తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యపేట
యాద్రాద్రి భువనగిరి
ఆదివారం
22 డిసెంబర్ 2024
పేజీలు : 08
Follow :





## ధర్మశాస్త్ర అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో వైభవంగా పడి పూజ

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
భక్తి పారవశ్యంతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని టీపీసీసీ సభ్యులు, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి అన్నారు.శనివారం సూర్యాపేట పట్టణంలోని శబరి నగర్ లో ధర్మశాస్త్ర అన్నదాన సేవా సమితి నిర్వాహకులు యర్రంశెట్టి ఉపేందర్,సీనియర్ జర్నలిస్ట్ తోట నర్సయ్య,వెంపటి పురుషోత్తం ఆధ్వర్యంలో మహాపడి పూజ కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేసి స్వామి వారికి పంచామృతాలతో అభిషేకాలు, అర్చనలు, పూలతో పూజలు చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఒక్కపూట భోజనంతో అనునిత్యం పూజలు చేస్తూ కఠిన దీక్షలు చేస్తున్న వారికి అయ్యప్ప స్వామి వారి ఆశీస్సులు తప్పక ఉంటాయన్నారు. ఆధ్యాత్మికతతో సన్మార్గంలోకి పయనించవచ్చని అన్నారు.ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. లోకాలను కాపాడే ఆ అయ్యప్ప స్వామి అనుగ్రహముతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. పవిత్రమైన అయ్యప్పస్వామి మాలధారణకు ఎంతో ప్రాధాన్యతను ఉందని తెలిపారు.హరిహరసుతుడు అయ్యప్పస్వామి వారి అనుగ్రహముతో ప్రజలందరు ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.అనంతరం మాలధారణ స్వీకరించిన భక్తులందరూ తీర్థప్రసాదాలను స్వీకరించారు.



## ఘనంగా అయ్యప్ప స్వామి పంబా ఆరట్టు మహోత్సవం

**పట్టు వస్త్రాలు సమర్పించిన జిల్లా కలెక్టర్ మున్సిపల్ చైర్మన్**

భువనగిరి కలెక్టరేట్ ,డిసెంబర్ 21 (జనం సాక్షి)
ధనుర్మాసాన్ని పురస్కరించుకొని భువనగిరి పట్టణంలో హరిహరపుత్ర అయ్యప్ప స్వామి పంబా ఆరట్టు మహోత్సవం సందర్భంగా శనివారం రోజు సాయంత్రం భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు , మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు పట్టు వస్త్రాలను సమర్పించడం జరిగింది. అనంతరం సి.వెంకటేష్ శర్మ గురు స్వామి ప్రధాన తాంత్రి వర్యులు ఆధ్వర్యంలోపంబా ఆరట్టు మహోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ కమిషనర్ రామాంజుల రెడ్డి , భువనగిరి మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ , కౌన్సిలర్లు పోత్నక్ ప్రమోద్ కుమార్ , రత్నపురం బలరాం , ఈరపాక నర్సింహా , కైరంకొండ వెంకటేష్ , ఏవి కిరణ్ , ఉదారి సతీష్ , బోర్ర రాకేష్ , అంద శంకర్, ఆంజనేయులు, దిడ్డికాడి భగత్ , కొడారి వినోద్ , అనురాధ , ఎల్లమ్మ , తంగేళ్లపల్లి శ్రీవాణి, కోళ్ల గంగాభవాని , చెన్న స్వాతి , వడిచెర్ల లక్ష్మి ,వెంకట్ నాయక్, పచ్చల హేమలత , పడిగెల రేణుక మరియు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు. శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి ఉత్సవ విగ్రహంతో పురవీధుల గుండా ఊరేగించి భువనగిరి పెద్ద చెరువులో అఖండ నవాభిషేకములు అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది.




**బాలికొన్నత పాఠశాలలో**
## గణిత దినోత్సవం

భద్రాచలం డిసెంబర్ 31( జనం సాక్షి)
భద్రాచలం బాలికొన్నత పాఠశాలలో శనివారం నాడు గణితదినోత్సవం సందర్భంగా నన్నపనేని మోహన్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు రమ అధ్యక్షతన గణిత శాస్త్ర పితామహుడు రామానుజన్ గణితం, సేవలపై క్విజ్ ,ఆటలు, గణిత, డ్రాయింగ్ మొదలు పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామ్మోహన్ రావు, విశిష్ట అతిథిగా రాజా శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ రామానుజం సేవలు గణితం ఆవశ్యకత మొ" అంశాల గురించి వివరించారు. ఈ సందర్భంగా క్విజ్.ఆటలు.గణిత ప్రాజెక్టులు.డ్రాయింగ్ మొదలగు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. అందులో భాగంగా అన్నెం పాన్విత 9వ తరగతి డ్రాయింగ్, గ్రాఫ్ లలో మొదటి బహుమతి అందజేశారు .ఈ కార్యక్రమం లో పాఠశాల గణిత ఉపాధ్యాయులు ఏడుకొండలు. పద్మ. సుమలత ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యర్థులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విజయవంతంగా ముగిసిన సిపిఐ(ఎం) జిల్లా మహాసభలు

**15 తీర్మానాలు ఆమోదం**
**525 మంది ప్రతినిధులు హాజరు**
**23న రైతు రుణమాఫీ పై ఖమ్మం కలెక్టరేట్ ఎదుట సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా**
**నేడు మండల కేంద్రాల్లో, ఖమ్మంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ఆందోళన**
**6 గ్యారంటీలు, జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై ఆందోళనలు**
**విలేకరుల సమావేశంలో సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**

మిగతా 11లో..




**అసెంబ్లీ వేదికగా మునుగోడు నియోజకవర్గ**
## అభివృద్ధి పైచర్చ జరుగేనా..

మర్రిగూడ,డిసెంబర్ 21,(జనంసాక్షి)
అసెంబ్లీ వేదికగా మునుగోడు నియోజక వర్గ అభివృద్ధిపై చర్చ జరుగేనా నియోజకవర్గ ప్రజలంతా ఇదే విషయాన్ని అసెంబ్లీ చర్చ జరుగుతుందని ఆశగా ఎదురు చూస్తున్నారు, నియోజకవర్గంలో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే సంవత్సర కాలం నుంచి అలాగే ఉన్నది, అభివృద్ధి పనులు కూడా జరగకపోవడం ప్రజలు తీవ్ర నిరాశతో ఉన్నారు, నియోజకవర్గంలో ఆశించిన అభివృద్ధి జరగడం లేదు, అభివృద్ధికి నోచుకోని గ్రామాలు ఎన్నో అభివృద్ధి నిధుల కోసం ఎదురు చూస్తున్నాయి, నియోజకవర్గ వ్యాప్తంగా రోడ్లు అస్తవ్యస్తంగా మరి పూర్తిగా పాడైపోయాయి, గ్రామాల నుండి మండల కేంద్రాలకు, జిల్లా కేంద్రాలకు వెళ్లే రోడ్లు పూర్తిగా పాడైపోయి రవాణాకు కష్టంగా మారాయి, 8 నెలల కిందట శంకుస్థాపన చేసిన పనులు కూడా ప్రారంభం కాకపోవడంతో ప్రజల నుండి ప్రభుత్వం పై తీవ్ర వ్యతిరేకత వస్తుంది, నియోజకవర్గంలో మెరుగైన ప్రభుత్వ వైద్యం అందుబాటులో లేదు, ప్రభుత్వ ఆసుపత్రిలో సదుపాయాలు కూడా లేకపోవడం




ఆసుపత్రులలో అన్ని సేవలు ప్రజలకు అందడం లేదు డాక్టర్లు, పరికరాలు లేక చాలీచాలని వైద్య సేవలతో ప్రభుత్వ ఆసుపత్రులు నెట్టుకొస్తున్నాయి, మెరుగైన వైద్యం అందాలంటే హైదరాబాద్ పోవాల్సిందే.. మండల కేంద్రాల్లో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయవలసిన అవసరం ఉంది, పేదవాడికి కనీస సౌకర్యాలైన విద్య వైద్యం అందాలి. నియోజకవర్గస్థాయిలో చెప్పుకోదగిన ప్రభుత్వ పాఠశాలలు, హాస్టల్లో లేవు.. మండల కేంద్రాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో కూడా పూర్తి స్థాయిలో వసతులు

**అభివృద్ధికి నోచుకోని ప్రభుత్వ పాఠశాలలు,హాస్టల్లు**
**మెరుగుపడని ప్రభుత్వ వైద్యం..**
**అస్తవ్యస్తంగా పాడైపోయిన రహదారులు..**
**ఇందిరమ్మ ఇండ్ల కోసం లక్షల్లో దరఖాస్తులు..**
**గ్రామాలలో సంవత్సర కాలం నుంచి అభివృద్ధి పూర్తిగా నిలిచిపోయింది**
**పరిష్కారం కానీ శివన్నగూడ భూనిర్వాసితుల సమస్యలు**

లేక ప్రభుత్వ పాఠశాలలో చేరి విద్యార్థుల సంఖ్య రోజురోజుకు తగ్గుతుంది, మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలను మరింత బలోపేతం చేసే సమయం ఆసన్నమైంది ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి నిధులు, ఉపాధ్యాయులను కేటాయించి ప్రభుత్వ పాఠశాలలు మరింత బలోపేతంగా చేయవలసిన అవసరం ఉంది గ్రామాలలో సంవత్సర కాలం నుంచి అభివృద్ధి పూర్తిస్థాయిలో నిలిచిపోయింది, సంవత్సర కాలం నుంచి సర్పంచ్ ఎన్నికలు నిర్వహించక పోవడంతో గ్రామాలలో

మిగతా 11లో..



## త్రివేణి లో గణిత శాస్త్ర దినోత్సవం

ఖమ్మం, (జనంసాక్షి):

డిసెంబర్ 22 శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా శనివారం గణిత శాస్త్ర దినోత్సవాన్ని టిఫిన్ స్కూల్లో ఘనంగా శనివారం నిర్వహించారు. ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో జరిగిన కార్యక్రమాల్లో ప్రైమరీ, ఫౌండేషన్, ఇంపాక్ట్ విభాగాల విద్యార్థిని విద్యార్థులకు వేరువేరుగా క్విజ్ పోటీలు నిర్వహించారు. గత నాలుగు రోజులుగా పాఠశాలలో గణిత శాస్త్ర దినోత్సవానికి సంబంధించి వ్యాసరచన, ఉపన్యాసాలు, వైజ్ఞానిక ప్రదర్శన, మొదలైన అంశాల్లో పాల్గొని విజేతలైన విద్యార్థినీ విద్యార్థులకు, గణిత శాస్త్రంలో అత్యధిక ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు, క్విజ్ పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో పాఠశాలలోని గణిత శాస్త్ర ఉపాధ్యాయనీ, ఉపాధ్యాయులం దరికీ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ విద్యార్థులకు గణిత శాస్త్రం జీవితకాలం అన్ని రంగాలలో అన్ని సందర్భాలలో ఎంతో ఉపయోగకర మైనదని గణితాన్ని నేర్చుకోవడం ద్వారా భౌతిక శాస్త్రము, రసాయన శాస్త్రము, ఇతర శాస్త్రాలన్నీ ఎంతో సులభంగా నేర్చుకోవచ్చని అన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ గణిత శాస్త్రం సర్వ శాస్త్రాలకు తల్లి వంటిదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా అశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఇల్లందులో ఉత్తమ గృహాల పరిశీలన



ఇల్లందు డిసెంబర్ 22 (జనంసాక్షి) : ఇల్లందు ఏరియా లో సింగరేణి దినోత్సవం సందర్భంగా ఓల్డ్ కాలనీ మరియు జెకె కాలనీ లోని సింగరేణి అధికారుల మరియు ఉద్యోగుల క్వాటర్స్ లను ఈరోజు ఏరియా ఎన్విరాన్మెంట్ ఆఫీసర్ ధనుంజయ రెడ్డి తో పాటు కమిటీ సభ్యులు, డిప్యూటీ స్టేట్ ఆఫీసర్ శివ వీరకుమార్, ఎస్సీ సివిల్ వెంకటేశం, సీనియర్ పిఓ అజయ్ సందర్శించారు. ఈ సందర్భంగా హరిత గృహాలు ఎంపిక కోసం క్వాటర్ల ఆవరణలో పెంచుతున్న మొక్కలు పచ్చదనం ఆహ్లాదకరమైన వాతావరణం తలపించే విధంగా తీర్చిదిద్దిన గృహాలను పరిశీలించి పర్యావరణహితంగా పచ్చదనంతో కళకళ లాడే ఉద్యోగుల క్వాటర్లను ఎంపిక చేసారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు డిసెంబర్ 23 నిర్వహించే సింగరేణి దినోత్సవం రోజున బహుమతులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

## ఆకట్టుకున్న ఏఐ టీచర్ ప్రాజెక్ట్




ఖమ్మం, (జనంసాక్షి):

ఖమ్మం నగరంలోని మిలీనియం స్కూల్ లో నిర్వహించిన సైన్స్ ఫెయిర్‌లో 8వ తరగతి విద్యార్థిని అఫియా అనం ఆధునిక సాంకేతికతకు ఉపయోగపడే "%ూ× ఎఝఎష్ట్రవతీ%" ప్రాజెక్ట్‌ను రూపకల్పన చేసి తన ప్రతిభను చాటుకుంది. ఈ ప్రాజెక్టు విద్యార్థినిలో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీసింది. ఆమె ప్రాజెక్టు ప్రత్యేక ప్రశంసలను అందుకోగా, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు విద్యార్థిని ని అభినందించారు.



## మండలంలో డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి

### సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్ర

జూలూరుపాడు డిసెంబర్ 21 జనంసాక్షి

జూలూరుపాడు కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కిడ్నీ వ్యాధిగ్రస్తుల కొరకు డయాలసిస్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఆ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ జిల్లా చంద్ర నరేంద్ర కుమార్ మాట్లాడుతూ జూలూరుపాడు మండలంలో కిడ్నీ వ్యాధిగ్రస్తుల సంఖ్య రోజురోజుకు పెరుగుతుందని, మండలంలోని కొన్ని గ్రామాల్లో కిడ్నీ వ్యాధితో అధిక సంఖ్యలో బాధపడుతున్నారన్నారు. వయసుతో సంబంధం లేకుండా చిన్న పిల్లల దగ్గర నుంచి పెద్దల వరకు మృత్యుతో పోరాడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల కాలంలో అనంతారం గ్రామంలో కిడ్నీ వ్యాధితో ముగ్గురు చనిపోవడం జరిగిందని కిడ్నీ వ్యాధిగ్రస్తులు డయాలసిస్ సేవలు కోసం కొత్తగూడెం, ఖమ్మం, వరంగల్ వంటి పట్టణాలకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందన్నారు. తక్షణమే జూలూరుపాడు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ గా అప్గ్రేడ్ చేసి డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ వెంకటేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు.
ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గుండేపిన్ని వెంకటేశ్వర్లు, %ఖఅఎట% జిల్లా కార్యదర్శి %ంఎ% నాగుల్ మీరా, సిపిఐ నాయకులు వల్లమల్ల సామేలు ,%ంఎ% చాంద్ పాషా,ఎల్లంకి మధు, కంపసాటి నాగేశ్వరరావు, బడుగు వీరస్వామి,గార్లపాటి శివకృష్ణ, పాలెపు ప్రభాకర్, నిమ్మటూరి లచ్చయ్య, వంశీ తదితరులు పాల్గొన్నారు.



## మర్రిగూడ మండలంలో ఫ్లోరోసిస్ ఇంటింటి సర్వే ప్రారంభం..

**మండల పరిధిలో ఉన్న 39,700 జనాభా పై సర్వే**

**గత రెండు రోజుల నుండి 6932 మంది పై సర్వే**

**ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ దీపక్**

మర్రిగూడ, డిసెంబర్ 21,(జనంసాక్షి)

మర్రిగూడ మండలంలో ఫ్లోరోసిస్ ఇంటింటి సర్వే ప్రారంభం.... నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి ఆదేశాల మేరకు ఈనెల 19 వ తేదీన ఫ్లోరోసిస్ ఇంటింటి సర్వే ప్రారంభమైందని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ దీపక్ తెలిపారు, మర్రిగూడ మండల పరిధిలో ఉన్న 20 గ్రామపంచాయతీలో ఉన్న 39,700 జనాభా పై 37 టీమ్స్ గా విభజించి ప్రతి ఇంటికి వెళ్లి ఫ్లోరోసిస్ బాధితులను గుర్తిస్తారని తెలిపారు, రెండు రోజుల నుంచి 6932 మందిపై సర్వే చేసినట్లు తెలిపారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రపంచ ధ్యాన దినోత్సవ వేడుకలు



సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):

ప్రపంచ ధ్యాన దినోత్సవంను పురస్కరించుకొని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు ఏఎస్పీ నాగేశ్వరరావు అధ్వర్యంలో శనివారం జిల్లా పోలీస్ కార్యాలయం నందు పోలీసు సిబ్బందితో ధ్యాన కార్యక్రమం నిర్వహించారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ ధ్యాన కేంద్ర శిక్షకులు పోలీసు సిబ్బందిచే ధ్యానం చేయించారు. ఈ ధ్యాన శిక్షణ కార్యక్రమం నందు 250 మంది సిబ్బంది పాల్గొని ధ్యానం చేశారు. ఈ సందర్భంగా ఏఎస్పీ నాగేశ్వరరావు మాట్లాడుతూ శారీరక దృఢత్వంతో పాటు మానసిక దృఢత్వం కూడా కలిగి ఉండాలన్నారు. సిబ్బంది ఒత్తిడిని అధిగమించడానికి వీలైనప్పుడు ధ్యానం యోగ లాంటి కార్యక్రమాలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ నరసింహ చారి, సూర్యాపేట టౌన్ సిఐ వీరరాఘవులు సూర్యాపేట రూరల్ సీఐ రాజశేఖర్, ఆర్ఎస్ఐలు, ఎస్ఐలు, ఏఆర్ సిబ్బంది, ఎస్బీ, డి సి ఆర్ బి, షీ టీమ్స్, సూర్యాపేట పట్టణ పీఎస్, రూరల్ పీఎస్, చివ్వెంల పిఎస్, పెన్ పహాడ్ పీఎస్ సిబ్బంది పాల్గొన్నారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ ధ్యాన కేంద్రం శిక్షకులు పాల్గొన్నారు.

## ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ నూతన జిల్లా కమిటీ ఎన్నిక

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):

జిల్లాలో రవాణా రంగంలో పని చేస్తున్న లారీ, ఆటో, ట్రాక్టర్, కార్, గూడ్స్ లారీ,ప్రైవేట్ స్కూల్ బస్, ఆర్టీసీ హైర్ బస్ కార్మికుల సమావేశం శనివారం జిల్లా కేంద్రంలోని సీఐటియు కార్యాలయంలో యాదగిరి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా యాదగిరి,ఉపాధ్యక్షులుగా సాయికుమార్, ఉపేందర్, సైదయ్య,రామ్మూర్తి,కార్యదర్శిగా రాంబాబు,సహాయ కార్యదర్శులుగా స్వరాజ్యం,యర్రయ్య, వేలాద్రి, వెంకన్న, కోశాధికారిగా కిషోర్ కుమార్,కమిటీ సభ్యులుగా గౌస్ బాబా, శేఖర్, రవి, అబ్బులు, వీరస్వామి, అంజయ్య, సైదులు, ఈదయ్య, నాగులు, నాగరాజు, చిరంజీవి,రమేష్, మొయిన్ పాషాను ఎన్నుకున్నారు.

# పేదవాడు ఉన్నంతవరకు ఎర్రజెండా పోరాడుతుంది

## సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా



జూలూరుపాడు డిసెంబర్ 21 జనంసాక్షి

పేదవాడు ఉన్నంతవరకు వారి హక్కుల కోసం నిరంతరం ఎర్రజెండా పోరాడుతూనే ఉంటుందని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి షేక్ సాబీర్ పాషా పేర్కొన్నారు. శనివారం జూలూరుపాడు మండలం కౌన్సిల్ కార్యవర్గ సమావేశం ఆ పార్టీ సీనియర్ నాయకులు ఎల్లంకి మధు నివాసంలో సిరిపరపు వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా షాబీర్ పాషా మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం, అధికారం వున్నా లేకున్నా పేద ప్రజల పక్షాన సిపిఐ ఉంటుందన్నారు. పాలకులు మారిన పేదవాడు జానెడు పొట్ట కోటి కోసం చేసే పోరాటం మాత్రం ఆగడం లేదన్నారు. పేదవాడి గురించి పట్టించుకోని పాలకులు దేశ సంపదను కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పి ప్రభుత్వ సంస్థలను ప్రవేట్ పరం చేసి అంబానీ, ఆదానిలకు ఊడిగం చేస్తున్నారని విమర్శించారు. సిపిఐ పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాలు అయిన సందర్భంగా వాడవాడల పార్టీ శతజయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని ఆయన పిలుపునిచారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్, సిపిఐ మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు, %ఖఅఎట% జిల్లా కార్యదర్శి, ఎస్కె నాగుల్ మీరా, సిపిఐ నాయకులు, గుడిమెట్ల సీతయ్య, %ంఎ% చాంద్ పాషా కంచర్ల రాజు, కంపసాటి నాగేశ్వరరావు, బడుగు వీరస్వామి, వెంకటప్పయ్య, గార్లపాటి శివకృష్ణ, నిమ్మటూరి లచ్చయ్య, పవన్,దేవినేని రాము, %ఖఅంట% జిల్లా సహాయ కార్యదర్శి గుగులోత్ వంశీ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌హెచ్‌ఆర్‌సికి వృద్ధురాలు ఫిర్యాదు..

**తన భూమిని కొడుకుకు మనవడికి రిజిస్ట్రేషన్ చేశానన్న వృద్ధురాలు**

**తిండి పెట్టడం లేదని ఆవేదన**

**తనకు జీవన భృతి ఇప్పించాలని వినతి**

**ఆర్డీవో కు ఫిర్యాదు చేసిన ఎన్ హెచ్ ఆర్ సి**

**స్పందించిన ఆర్డిఓ రమణారెడ్డి**

**ఎన్ హెచ్ ఆర్ సి కి కృతజ్ఞతలు తెలియజేసిన పగిళ్ల లక్ష్మమ్మ**



దేవరకొండ,డిసెంబర్ 21(జనం సాక్షి)
కని,పెంచి,పెద్ద చేసిన కొడుకు వృద్ధాప్యంలో తనకు ఆసరాగా ఉంటాడని, ఉన్న ఏడెకరాల భూమిని మనవడు కొడుకుకు రాసిచ్చానని, అచేతన స్థితిలో తనకు గూడు లేక బుక్కడు అన్నం పెట్టలేని పరిస్థితుల్లో న్యాయం చేయాలని ఎన్ హెచ్ ఆర్ సి కి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసింది ఓ వృద్ధురాలు. వివరాల్లోకి వెళ్తే పిఏపల్లి మండలంలోని వద్దిపట్ల గ్రామానికి చెందిన పగిళ్ల లక్ష్మమ్మ కు ముగ్గురు కుమార్తెలు ఒక కుమారుడు తనకున్న భూమిని కొడుకు మనవడికి అందించాలని కొడుకు మనవడు తనను ఇప్పుడు పట్టించుకోవడంలేదని పట్టడన్న పెట్టే వాళ్ళు కూడా లేరని ఉన్న భూమిని వారికి ఇవ్వడంతో తనని ఇప్పుడు పట్టించుకోవడంలేదని ఎన్ హెచ్ ఆర్ సి కి రాష్ట్ర అధ్యక్షులు ఆర్.బి రాథోడ్ ప్రధాన కార్యదర్శి సయ్యద్ గౌస్ షాషకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. శనివారం ఫిర్యాదుని తీసుకొని ఎన్ హెచ్ ఆర్ సి సభ్యులు ఆర్డీవో రమణారెడ్డిని కలిశారు. స్పందించిన ఆర్డీవో రమణారెడ్డి లక్ష్మమ్మ కుమారుడిని పిలిపించి సత్వర న్యాయం చేయడం కోసం అన్ని ప్రయత్నాలు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు ఆర్.బి రాథోడ్ ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ గౌస్ పాషా, రాష్ట్ర లీగల్ సెల్ జున్నుదయ మండల దేవరకొండ మండల అధ్యక్షులు ముసిని అంజన్, అంకురి రాజేష్, అల్తాఫ్, గార్లపాటి శీను ,ఆనంద్ మాధవ్, మహేందర్, అరుణ్, తదితరులు పాల్గొన్నారు.



## 12 రోజులుగా కొనసాగుతున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె

నల్లగొండ రూరల్,డిసెంబర్ 22, (జనం సాక్షి)
గత 12 రోజులుగా కొనసాగుతున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె రోజురోజుకు ఉధృతం అవుతుంది.తమను రెగ్యులర్ చేయాలని, విద్యాశాఖలోని సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులుగా రాష్ట్రవ్యాప్తంగా 19300 మంది నల్గొండ జిల్లాలో దాదాపుగా 1100 మంది వివిధ విభాగాలుగా పనిచేస్తున్నారు. గత 20 సంవత్సరాలుగా విద్యాశాఖ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తూ ఉన్నారు.సరైన వేతనాలు అందక తీవ్ర అవస్థ పడుతున్నారు.శనివారం ఆర్ట్,క్రాఫ్ట్ ఉపాధ్యాయులు వారి యొక్క కళా నైపుణ్యాలు ప్రదర్శించారు.రోడ్డు పైన చదువుతూ నిరసన తెలిపారు.సీఎం సమగ్ర శిక్ష ఉద్యోగుల ఆవేదన వినాలని, రెగ్యులర్ చేస్తానని హామీ ఇచ్చి మౌనంగా ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే మాకు న్యాయం చేయాలనిడిమాండ్ చేస్తున్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలి. అప్పటివరకు పే స్కేల్ అమలు చేయాలని కోరుతున్నారు.జిల్లాలో ఉన్న 1111ఉద్యోగులు ఈ కార్యక్రమానికి ప్రతిరోజు హాజరవుతూ ప్రభుత్వం హామీ ఇచ్చేవరకు మా నిరవధిక దీక్షను ఇలాగే కొనసాగిస్తామని సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మొలుగూరి కృష్ణ,బొమ్మగాని రాజులు తెలిపారు.సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ కొండ చంద్రశేఖర్, మహిళా అధ్యక్షురాలు గుమ్మల మంజులారెడ్డి,మహిళా కార్యదర్శి సావిత్రి,అసోసియేట్ ప్రెసిడెంట్ వి.సావిత్రి గారు, కోశాధికారి పుష్పలత,సాయిల్,ఉపాధ్యక్షులు వెంకట్,జి వెంకటేశ్వర్లు,ఎర్రమల్ల నాగయ్య,ప్రచార కార్యదర్శి చందపాక నాగరాజు,బంటు రవి,లలిత, కొండయ్య,యాదయ్య,యాట వెంకట్,జి వెంకటేశ్వర్లు,ధార వెంకన్న,( శీనివాస్,వి రమేష్, వసంత,సుజాత, నిరంజన్,వెంకటకృష్ణ, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ట్రాన్స్ఫార్మర్ దిమ్మె(ప్లింత్) కట్టుబడికి కాంట్రాక్టర్‌కు డబ్బులు ఇవ్వ వద్దు.. ఏడిఈ,, ఏఈ.

మిర్యాలగూడ డిసెంబర్ 21 (జనం సాక్షి)
దామరచర్ల మండల విద్యుత్ వినియోగదారులకు అగ్రికల్చర్ కు మంజూరైనటు వంటి ట్రాన్స్ఫార్మర్ పనులకు సంబంధించిన దిమ్మె(ప్లింత్దానికిను కాంట్రాక్టర్ కట్టుకుంటాడని, దానికి సంబంధించిన డబ్బులు మనము కాంట్రాక్టర్ కి ఇవ్వనవసరంలేదని, ఒకవేళ ఆ దిమ్మకు అయిన ఖర్చు కాంట్రాక్టర్ మీ దగ్గర డబ్బులు ఇవ్వమని ఇబ్బంది పెట్టి అడిగినట్లయితే సంబంధిత ఏఈ/ ఆపరేషన్ దామరచర్ల మరియు ఏడిఈ ఆపరేషన్ లను ఏడీఈ 8332040183, ఏఈ 9440813581 చరవాణి ద్వారా సంప్రదించాలని కోరారు.



**దళిత సంఘాలు, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో**

## హెూం మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మ దగ్ధం..

**అంబేద్కర్ పై చేసిన అనుచిత వాక్యాలకు అమిత్ షా వెంటనే క్షమాపణ చెప్పాలి**

**కాంగ్రెస్ పార్టీ నాయకులు కుక్క కుమార్**

భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 21(జనం సాక్షి):
పార్లమెంట్ లో కేంద్ర హెూం మంత్రి అమిత్ షా, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా శనివారం నాడు భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ, దళిత సంఘాల ఆధ్వర్యంలో హెూం మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మని దగ్ధం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు కుక్క కుమార్ మాట్లాడుతూ అమిత్ షా వెంటనే క్షమాపణ చెప్పాలని, తన పదవికి రాజీనామా చేయాలని, ఏపీ ముఖ్యమంత్రి బీజేపీకి మద్దతు ఇస్తున్నందున నారా చంద్రబాబు నాయుడు కూడా డిమాండ్ చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు భారత లవ కుమార్, మాజీ ఎంపీటీసీ కొట్టం కరుణాకర్ రెడ్డి, కొండమడుగు రాజు, ఎమ్మార్పీఎస్ అద్యక్షులు బస్వయ్య, కొమ్ము లక్ష్మణ్, కరగల్ల కుమార్, పోచంపల్లి బ్యాంక్ డైరెక్టర్ కొండమాడుగు ఎల్లాస్వామి, అంబేద్కర్ సంఘం అద్యక్షులు నల్ల నాగేష్, కుక్క భిక్షపతి, నరేష్, సన్నీ, శ్రీను, జగన్, భాస్కర్, మీసాల గణేష్, లింగస్వామి, వెంకటేష్, శ్రీను, ధనుంజయ, భిక్షపతి, వడ్డే పల్లి యాదగిరి, అఖిలపక్ష నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నీలకంఠ రామస్వామినూతన రథం నిర్మాణానికి శంకుస్థాపన

**నీలకంఠ రామస్వామి దేవస్థానం చైర్మన్ రాపోలు యాదగిరి**

మర్రిగూడ, డిసెంబర్ 21, (జనం సాక్షి)
మర్రిగూడ మండలంలోని శివన్నగూడ గ్రామంలో గల శ్రీ నీలకంఠ రామస్వామి దేవస్థానం లో నూతన రథం నిర్మాణానికిరామస్వామి దేవస్థానం చైర్మన్ రాపోలు యాదగిరి ప్రత్యేక పూజలు నిర్వహించి శంకుస్థాపన చేశారు, అనంతరం దేవస్థానానికి నూతనంగా సీసీ రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభించారు, ఈ కార్యక్రమంలో దేవస్థాన ధర్మకర్తలు చిట్యాల రంగారెడ్డి,ముడిగా నరసింహ యాదవ్, మోర నరసింహ ముదిరాజ్, శివన్నగూడమాజీ సర్పంచ్ చిట్యాల సబితా యాదగిరి రెడ్డి,పూజారి మారపల్లి వెంకటాచార్యులు, గ్రామస్తులు ఇరగదిండ్ల సత్తయ్య, జిల్లాగోని నరసింహ, ఆకుల యాదయ్య, ఊరుపక్క మహేందర్, పెరుమళ్ళ చంద్రయ్య, లోడే యాదయ్య, పల్లపు ఈదయ, అయితగోని వెంకటయ్య,కందికంటి శేఖర్, కుక్కల వెంకటేష్, రాంబాబు, నాగార్జున, మహేష్, మరియు గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు.



## టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర విద్య వైజ్ఞానిక మహాసభలను జయప్రదం చేయండి

**టీఎస్ యుటిఎఫ్ మర్రిగూడ మండల అధ్యక్షులు నాగవరం శ్రీనివాసరావు**

మర్రిగూడ, డిసెంబర్ 21,( జనంసాక్షి)
టీఎస్ యుటిఎఫ్ 6వ రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్ ను ఆ ఆదర్శ పాఠశాల మర్రిగూడ ఇంచార్జి ప్రిన్సిపాల్ జి. సబిత తో కలిసి టీఎస్ యుటిఎఫ్ మర్రిగూడ మండల అధ్యక్షులు నాగవరం శ్రీనివాసరావు ఆవిష్కరించారు అనంతరం ఆయన మాట్లాడుతూ నల్గొండ జిల్లా కేంద్రం లక్ష్మీ గార్డెన్స్ లో ఈనెల 28, 29, 30 తేదీలలో జరుగు రాష్ట్ర మహాసభలకు ముఖ్య అతిథులుగా శాసనమండలి చైర్మన్ గుత్త సుఖేందర్ రెడ్డి గారు రాష్ట్ర మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు పాల్గొంటారని తెలిపారు.ఈనెల 28 వ తేదిన విద్యా సదస్సులో భారత ఆర్థిక వ్యవస్థలో మధ్యతరగతి ప్రజలకు ఏమి జరుగుతుంది అనే అంశంపై ప్రొఫెసర్ కె.నాగేశ్వర్ ప్రసంగం ఉంటుందని అన్నారు. విద్యలో రాజ్యాంగం విలువలు ఆంధ్రజ్యోతి సీనియర్ పాత్రికేయులు డాక్టర్ కె .శ్రీనివాస్ ప్రసంగం,అనంతరం నూతన జాతీయ విద్యా విధానం -ప్రభుత్వ విద్య పై ప్రభావం అనే అంశంపై జవహర్ లాల్ నెహ్రూ యూనివర్సిటీ పూర్వవిద్యార్థి సంఘం అధ్యక్షులు కుమారి అయిషీ ఘోష్ ప్రసంగిస్తారని తెలిపారు. మండలంలో ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి పి. కృష్ణయ్య, ఉపాధ్యక్షులు ఎస్. వెంకట్ కుమార్, పి. స్వప్న, స్కూల్ కాంప్లెక్స్ కన్వీనర్ బి. శ్రీనివాస్, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు ఎన్.వెంకటయ్య, పి శ్రీనివాస్, లింగస్వామి, విజయ, అనురాధ, కోమలి, దోరతి, నాగ మనీషా, భవాని, కర్ణాకర్ రెడ్డి, సూర్యకుమారి,తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లాలోని నీటిపారుదల ప్రాజెక్టులను పూర్తి చేయాలి: తుమ్మల వీరారెడ్డి



చిట్యాల డిసెంబర్ 21(జనంసాక్షి)
నల్లగొండ జిల్లా సాగు, త్రాగు నీరు సమస్యలు పరిష్కరించాలంటే యస్ యల్ బి సి సొరంగ మార్గం, డిండి ఎత్తిపోతల, బ్రాహ్మణ వెల్లంల (ఉదయసముద్రం) వంటి నీటి ప్రాజెక్టులు పూర్తి చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి డిమాండ్ చేశారు.ఆయన చిట్యాల లో శనివారం నాడు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సొంత ఉమ్మడి జిల్లా లో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేయాల్సిన బాధ్యత ఎక్కువగా ఉందని చెప్పారు.ప్రాజెక్టులకు నిధులు మంజూరు చేయటంలో గత ప్రభుత్వాలు చేసిన నిర్లక్ష్యంను,రేవంత రెడ్డి సర్కారు చేయకుండా తగిన బడ్జెట్ కెటాయించి యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేసి రైతులను ఆదుకోవాలని కోరారు.డిండి ప్రాజెక్టుకు డి పి ఆర్ విషయం లో మరియు ఇతర సాగు నీటి ప్రాజెక్టుల నిర్మాణం విషయంలో ప్రభుత్వం స్పష్టతను తెలియజేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, మండల నాయకులు పామును గుళ్ళ అచ్చాలు, మండల నాయకులు కత్తుల లింగస్వామి,అరూరి శ్రీను, సుధాకర్ రెడ్డి, యాదయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 23న విడి పరికరాల బహిరంగ వేలం

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):సూర్యాపేట జిల్లా పోలీసుకు చెందిన పాత ప్రభుత్వ వాహనాల యొక్క విడి పరికరాలు, బ్యాటరీలు, టైర్స్ బహిరంగ అమ్మకంను ఈ నెల 23న సోమవారం జిల్లా కేంద్రంలోని ఇందిరమ్మ కాలనీ నందు గల పోలీస్ కార్యాలయం నందు నిర్వహించనున్నారు.ఈ బహిరంగ వేలం నందు ఎవరైనా పాల్గొనవచ్చు.ఈ బహిరంగ వేలంలో పాల్గొనే వారు సోమవారం ఉదయం 9 గంటలకు ఇందిరమ్మ కాలనీ నందు గల పోలీసు కార్యాలయానికి సకాలంలో చేరుకోవాలని సంబంధిత అధికారులు తెలిపారు.మరిన్ని వివరాలకు జిల్లా పోలీస్ మోటార్ ట్రాన్స్ పోర్ట్ అధికారి ఆర్ఎస్ఐ సురేష్ సెల్ నెంబర్ 8712686019లో సంప్రదించవచ్చని తెలిపారు.



## రాజకీయంగా ఎదుర్కోలేక కాంగ్రెస్ తెరతీసిన అక్రమ కేసుల డ్రామా..

**బి ఆర్ ఎస్ వి యాదాద్రి భువనగిరి జిల్లా నాయకులు బంగారు వెంకటేష్.,**

సంస్థాన్ నారాయణపురం. (జనంసాక్షి):
బీఆర్ ఎస్ ని రాజకీయంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారిని ఎదుర్కోలేక ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను లక్ష్యం చేసుకొని కాంగ్రెస్ ప్రభుత్వం తెరతీసిన అక్రమాకేసుల డ్రామాను ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని బి ఆర్ ఎస్ వి భువనగిరి జిల్లా నాయకులు బంగారు వెంకటేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ కేటీఆర్ గారి ప్రశ్నలకు సమాధానం చెప్పలేక కక్షసాధింపు చర్యలు చేస్తు%శీ%దన్నారు.2023 లో దేశంలో అనేక నగరాలను కాదని హైదరాబాద్ ను ఫార్ములా-ఈ రేస్ కోసం ఎంచుకోవడం మనకు గర్వకారణం. ఈ రేస్ నిర్వహించిన ప్రముఖ నగరాల్లో న్యూయార్క్, లండన్,బెర్లిన్,బీజింగ్ వంటి నగరాల సరసన హైదరాబాద్ ను నిలబెట్టింది కేటీఆర్. కానీ కాంగ్రెస్ రాగానే కేవలం కక్షసాధింపు గా ఈ రేస్ ను రద్దు చేసింది. ఇప్పుడు కేటీఆర్ మీద అక్రమ కేసులో నమోదు చేసింది ఈ రేవంత్ ప్రభుత్వం.అసలు రాష్ట్ర ప్రభుత్వం నేరుగా ఫార్ములా-ఈ రేస్ నిర్వాహకులకు కట్టిన ఫీజును పట్టుకొని అవినీతి అనడమే తప్పు. రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగా హైదరాబాద్, తెలంగాణ బ్రాండ్ ఇమేజ్ ని దెబ్బ తీసే దుందుడుకు చర్యలు రేవంత్ రెడ్డి పతనానికి దారి తీస్తాయి.నిజం న్యాయస్థానాల సాక్షిగా తేలుతుంది. ప్రజా కోర్టులో కూడా రేవంత్ రెడ్డి కి శాస్తి జరగడం ఖాయం.అసెంబ్లీలో చర్చకు ధైర్యం చేయలేక రేవంత్ రెడ్డి , బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై అక్రమ కేసులతో భయాందోళనలకు గురిచేసే ప్రయత్నం చేయడం ఆయన అమాయకత్వం తప్ప మరొకటి కాదన్నారు. మీ చిల్లర వ్యవహారాలు మమ్మల్ని బయపెట్టలేవన్నారు.మేము కేసీఆర్ సైనికులం , తెలంగాణ ఉద్యమ పోరాట వీరులమన్నారు. అక్రమ కేసులతో బయపడేదిలేదని బంగారు వెంకటేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ వి నాయకులు చాపల రవిశంకర్, గంట పురుషోత్తం, గంగాదేవి గణేష్ ,ఏనుగుల మచ్చేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి, మంత్రి,ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం

చిట్యాల డిసెంబర్ 21(జనం సాక్షి)
నకిరేకల్ నియోజకవర్గంలో 16 వందల ఎకరాలకు నీరు అందివ్వడానికి ప్రభుత్వం ఆమోదం తెలపడం అలాగే ధర్మారెడ్డి పిల్లాయిపల్లి కాలువల ద్వారా గ్రామాలలో చెరువులు నింపడానికి కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,నీటిపారుదల శాఖ మంత్రివర్యులు నల్లమంద ఉత్తమ్ కుమార్ రెడ్డి,రాష్ట్ర రోడ్డు భవనాల సినిమాటోగ్రఫీ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి,నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం చిత్రపటాలకు చిట్యాల మండలం తాళ్లవెళ్ళంల గ్రామంలో మాజీ సర్పంచ్ జనగాం రవీందర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ వడ్డేపల్లి లక్ష్మయ్య ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించడం జరిగింది అనంతరం మాట్లాడుతూ గ్రామంలో చెరువు లో ఉన్న బోరు ద్వారా ప్రజలకు నీరు అందించడం జరుగుతుంది పక్కనే ఉన్న మూసి తో నీరు కలుషితం అవడం ప్రజలు వివిధ రకాల వ్యాధులతో బాధపడడం జరుగుతుందని దీనికి శాశ్వత పరిష్కారం కొరకు పక్కనే ఉన్న ఉదయ సముద్రం ద్వారా గ్రామానికి నీటిని అందించాలని జిల్లా మంత్రి స్థానిక శాసనసభ్యులకు మెమొరాండం ఇవ్వాలని నిర్ణయించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు చికిలం మెట్ల సైదులు అద్దెల లింగారెడ్డి కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# నాణ్యమైన విద్యను అందించాలి డిఈఓ: సోమశేఖర్ శర్మ

**కస్తూర్బా విద్యార్థులకు జిల్లా పరిషత్ ఉపాధ్యాయులతో స్పెషల్ క్లాస్లు విద్యార్థులకు బోధిస్తున్న అంశాలపై ఆరా కస్తూర్బా పాటశాలలోని వంటశాల, స్టోర్ గది సందర్శన**

ముదిగొండ, డిసెంబర్ 21, (జనం సాక్షి):
విద్యార్థుల విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి, నాణ్యమైన విద్యా బోధన చేయాలని జిల్లా విద్యాధికారి సోమ శేఖర్ శర్మ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని న్యూ లక్ష్మీపురం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం మరియు జెడ్పి. హెచ్.ఎస్ ఉన్నత పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్బంగా రికార్డులు, పరిసరాలు, విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం, తయారీ విధానమును స్టోర్ రూమ్ లను పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనము మెనూ ప్రకారం అందించాలని పేర్కొన్నారు.విద్యార్థినులతో ముఖాముఖి మాట్లాడి విద్యార్థులకు బోదిస్తున్న అంశాలపై ఆరా తీశారు.ప్రత్యేకంగా 9వ,పదవ తరగతి విద్యార్థులకు బోధన చేశారు అలాగే పాటశాల ఆవరణలోని టాయిలెట్లను, పరిసరాలను స్వయంగా పరిశీలించి ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచే విధంగా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం సమగ్ర శిక్షా సమ్మెలో కస్తూర్బా పాఠశాల టీచర్లు ఉన్నందున కస్తూర్బా విద్యార్థినులు క్లాస్లు మిస్స్ అవ్వకుండా మండల విద్యాధికారి రమణయ్య, న్యూ లక్ష్మీపురం జిల్లా



పరిషత్ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ మైత్రి, ఉపాధ్యాయులతో కలిసి సమావేశం ఏర్పాటు చేసి కస్తూర్బాలోని విద్యార్థినులకు సబ్జెక్టుల వారీగా బోధన చేయాలని న్యూ లక్ష్మీపురం జిల్లా పరిషత్ ఉపాధ్యాయులను ఆదేశించారు. వారి వెంట మండల విద్యాధికారి రమణయ్య తదితరులు ఉన్నారు.




## నేడు ఆర్యవైశ్య సంఘం జిల్లా నూతన కమిటీ పదవీ ప్రమాణ స్వీకారం

**హాజరుకానున్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

నల్లగొండ రూరల్,డిసెంబర్ 21,(జనంసాక్షి)
ఇటీవల నూతనంగా ఎన్నికైన నల్లగొండ జిల్లా ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ పదవీ ప్రమాణ స్వీకారం ఈనెల నేడు నల్లగొండ పట్టణంలోని బండారు గార్డెన్స్ లో నిర్వహించినట్లు నూతన అధ్యక్షుడు తేలు కుంట్ల చంద్రశేఖర్, పట్టణ మాజీ అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ పదవి ప్రమాణ స్వీకారోత్సవానికి రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి,ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అమరావాది లక్ష్మీనారాయణ,శాసన మండలి సభ్యులు బొగ్గరం దయానంద్,ఆర్యవైశ్య సంఘం కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత. పోలీస్ హౌసింగ్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్,ఆర్య వైశ్యసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఊరే లక్ష్మణ్ తో పాటు రాష్ట్ర జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొంటున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన ఆర్యవైశ్యులను కోరారు.

## ఏనుగు రఘుమారెడ్డి నీ సన్మానించిన వెలిమినేడు గ్రామ శాఖ

చిట్యాల డిసెంబర్ 21(జనం సాక్షి)
నకిరేకల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన ఏనుగు రఘుమారెడ్డిని వెలిమినేడు గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుర్కంటి సత్తిరెడ్డి చిరుగోని శ్రీశైలం కొంపల్లి వెంకటరెడ్డి చీమల వీరేశం టేకుల అంజిరెడ్డి అంతటి సత్తయ్య పగిళ్ల యాదయ్య జనగాం సత్తయ్య తాటికొండ సత్యనారాయణ గోలి గణేష్ చింతకింది వెంకటేష్ మహేష్ పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.






## ఆర్టీసీ డిపోలో ముందస్తు క్రిస్మస్ వేడుకలు

దేవరకొండ ఆర్టిసి డిపోలో శనివారం డిపో సిబ్బంది ఆధ్వర్యంలో ముందస్తు సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో డీఎం రమేష్ బాబు,సెంటినరి యం.బి జాయిన్ చర్చ్ మిషన్ కాంపౌండ్ రెవరెండ్ కే. వేణు పాస్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్బంగా డిపో సిబ్బందితో కలిసి కేక్ కట్ చేసి ఒకరికొకరు శు భాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా పాస్టర్ మాట్లాడుతూ మనమందరం ప్రేమ, దయ, మంచితనంతో ఉండేలా ఆ ప్రభువు ఆశీర్వదించాలని కోరారు.ప్రియమైన ప్రభువా ఈ ప్రపంచమంతా శాంతి, సౌభ్రాతృత్వాలతో మెలగాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కె వేణు పాస్టర్, జి సాలయ్య, సలయ్య,పి అంజయ్య,దేవతల గ్యారి సోబెర్స్,రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జనం సాక్షి @ దేవరకొండ



## జిల్లా పరిషత్ పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్



చిట్యాల డిసెంబర్ 21(జనంసాక్షి)
చిట్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశం అలాగే ఫుడ్ ఫెస్టివల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాధవి ఆధ్వర్యంలో నిర్వహించి మాట్లాడుతూ పౌష్టికాహారం పై విద్యార్థులకు అవగాహన కల్పించడం విద్యార్థుల అభ్యున్నతి లక్ష్యంగా ప్రతినెల మూడో శనివారము తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు అనంతరము విద్యార్థినీ విద్యార్థులు తయారు చేసుకుని తీసుకువచ్చిన ఆహార పదార్థాల వంటకాలు పండ్లను స్టాల్స్ ను ఏర్పాటు చేసి ప్రదర్శించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పద్మజ, ఇందిర,కోణం శ్రీనివాస్, కవిత,సైదులు, ప్రసన్న, శైలజ, మంజుల, శంకరయ్య,సాధిక్,సౌమ్య విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా పిల్లుట్ల శ్రీనివాస్ నియామకం..

## గతంలో కోదాడ అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేసిన పిల్లుట్ల శ్రీనివాస్..

## నియామక పత్రం అందజేసిన బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య..

కోదాడ,జనంసాక్షి:
బీసీ కులాల హక్కుల కోసం కోదాడ పట్టణాన్ని వేదికగా చేసుకొని జిల్లా వ్యాప్తంగా అనేక పోరాటాలు చేసిన పిల్లుట్ల శ్రీనివాస్ సేవలను గుర్తించి బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా పిలుట్ల శ్రీనివాస్ ను నియమించారు.ఈ మేరకు శనివారం హైదరాబాద్ లోని బీసీ సంక్షేమ సంఘ కార్యాలయంలో నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం పిల్లుట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ ..తనపై నమ్మకంతో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా బాధ్యతలు అప్పగించిన బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్యకు కృతజ్ఞతలు తెలియజేశారు. గత కొన్ని ఏండ్లుగా తన జీవితాన్ని బీసీ కులాల హక్కుల కోసం ఆర్ కృష్ణయ్య అలుపెరగని పోరాటం చేస్తున్నారని,బీసీల సమస్యలపై



ఆర్.కృష్ణయ్య పిలుపుతో ఏ ఉద్యమా నికైనా సిద్ధంఅన్నారు. రాజ్యధికారంలో వాటా కన్నా చట్టసభల్లో బీసీలకు 50 శాతం ఇవ్వాలని, కానీ తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బడుగులకు 21 సీట్లు మాత్రమే ఇచ్చారని గుర్తు చేశారు. ఆర్ కృష్ణయ్య ఆదేశాలతో చట్టసభల్లో 50 శాతం వాటా కోసం పోరాటాన్ని ఉధృతం చేస్తామని, గ్రామ, మండల, జిల్లా కమిటీలు వేసి బీసీ సంఘాలను మరింత పటిష్టం చేస్తామని పిల్లుట్ల శ్రీనివాస్ తెలిపారు.



## పేద కుటుంబాలకు ఆసరాగా కళ్యాణ లక్ష్మి తహాశీల్దార్ పద్మ

కనగల్లు. డిసెంబర్ 21(జనంసాక్షి)
బడుగు బలహీన వర్గాల నిరుపేద కుటుంబాలకు కళ్యాణ లక్ష్మి పథకం ఆసరాగా నిలుస్తుందని తాసిల్దార్ పద్మ అన్నారు. శనివారం మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన 111 మంది లబ్దారులకు కళ్యాణ లక్ష్మి పథకం కింద మంజూరైన చెక్కులను శనివారం కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశా రు. ప్రభుత్వం నుంచి అమలవుతున్న ప్రతి సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి టి పార్వతమ్మ. ఎస్సై పి విష్ణుమూర్తి మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ గౌడ్ మాజీ సర్పంచ్ బోగారి రాంబాబు గోలి నర్సిరెడ్డి బాబురావువివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజా ప్రతినిధులు దిలీప్ రెడ్డి దొంతర బో యిన శివకుమార్ ఎండి హ ఫీస్ శ్రీను శ్రవణ్ కుమార్ సింగం లక్ష్మీనారాయణ ఆదిమల్ల సైదులు నరేష్ తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ..

భద్రాచలం డిసెంబర్ 21 (జనంసాక్షి):
నల్గొండ జిల్లాలో ఈనెల 28, 29, 30 తేదీలలో జరిగే టీఎస్ యుటిఎఫ్ ఆరవ రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయాలని కోరుతూ మండల విద్యాధికారి తోటమల్ల రమచే పోస్టర్ల ను ఆవిష్కరింప జేశారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్ విజయ్ కుమార్, మండల అధ్యక్షుడు కొమరం. శ్రీనివాస్, కార్యదర్శి పుష్పలత, సీనియర్ నాయకులు రాజా శ్రీనివాస్, సంఘ సభ్యులు సత్యవాణి, నాగ సువర్చల, తదితరులు పాల్గొన్నారు.



## జయ పాఠశాలలో ఘనంగా గణిత దినోత్సవ వేడుకలు

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
ప్రముఖ గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జన్మదినాన్ని పురస్కరించుకొని జాతీయ గణిత దినోత్సవ వేడుకలను జిల్లా కేంద్రంలోని జయ పాఠశాలల శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలలో విద్యార్థులు తయారు చేసిన గణిత నమూనాలు, పజిల్స్, వివిధ రకాల గణిత సమస్యలకు సులభరీతిలో సమాధానాలు చెప్పడం, రంగురంగుల ఆకర్షణీయమైన గణిత ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జయ వేణుగోపాల్, డైరెక్టర్లు జెల్లా పద్మ, బింగి జ్యోతి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని గణిత ప్రదర్శనలను తిలకించి విద్యార్థులను అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ గణితంలో మంచి మెలకువలు సాధించడానికి ఇలాంటి ప్రదర్శనలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు.



## పురుషోత్తపట్నంలో ఘనంగా మాజీ సీఎం వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు

భద్రాచలం డిసెంబర్ 21 (జనం సాక్షి): అల్లూరి సీతారామ రాజు జిల్లా ఎటపాక మండలం పురుషోత్తపట్నం గ్రామంలో మాజీ సీఎం, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం ఎటపాక మండలంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, అన్ని పంచాయతీల నుంచి, పురుషోత్తపట్నం లో ముందుగా వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి, అనంతరం భారీగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభిమానుల మధ్య, కేరింతలతో ఎంతో ఉత్సాహంగా, భారీ కేకును కట్ చేశారు. అనంతరం అందరూ కలిసి భద్రాచలం నందు గల నన్నపనేని మోహన్ జడ్పీ హైస్కూల్లో పేద పిల్లలకి నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిల్లు, జామెంట్రీ బాక్సులు, పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎటపాక ఎంపీపీ కాకా కామేశ్వరి, స్థానిక సర్పంచ్ బుద్ధ ఆదినారాయణ, స్థానిక ఎంపీటీసీ, గొంగడి వెంకటరామిరెడ్డి, రాయనపేట ఎంపీటీసీ, సోయం వెంకటరమణ, నెల్లిపాక ఎంపీటీసీ, బూరం అంజలి, దామెర్ల రేవతి,నూతనపాటి రామారావు, వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, వేమిరెడ్డి పండు, బాసిరెడ్డి సుబ్బమ్మ, అన్నెం నాగమణి, అన్నెం మంగమ్మ, గొంగడి సీతమ్మ. ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది



## రామయ్యకు రూ.60వేల విలువైన వెండి పళ్ళెం వితరణ

భద్రాచలం డిసెంబర్ 21 (జనంసాక్షి):
భద్రాద్రి రామయ్యకు శనివారం యూఎస్ఏ లో ఉంటున్న సందీప్, శాంతి దంపతులు స్వామివారికి వెండి పళ్ళెం విరాళంగా అందించారు. ముందుగా ఆంధ్రాలోని మూలవరులకు ప్రత్యేక ప్రజల నిర్వహించిన అనంతరం ఆలయ ప్రాంగణంలో ఉన్న ఉపాలయాలను సందర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయ అధికారులకు 648 గ్రాముల వెండితో తయారు చేయించిన రూ.60వేల విలువగల వెండి పళ్లెంఅందజేశారు. దాతనుఆలయ అధికారులు ఘనంగా సత్కరించారు.

## జన సైనికుడు కుటుంబానికి 5 లక్షల రూపాయలు భీమా చెక్కు

సంస్థాన్ నారాయణపురం.(జనం సాక్షి):
జనసేన క్రియాశీలక సభ్యులు సంస్థాన్ నారాయణపురం కి చెందిన గంగాపురం వెంకటేశం కొంత కాలం క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. వారి కుటుంబ సభ్యులుగంగాపురం మౌనికకి రూ.5 లక్షల జనసేన పార్టీ తెలంగాణా రాష్ట్ర ఇంచార్జి నేమూరి శంకర్ గౌడ్ ఈరోజు మధ్యాహ్నం హైద్రాబాద్ లోని కేంద్ర పార్టీ కార్యాలయం లో ఈ భీమ చెక్కు ను అందచేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ప్రేమ్ కుమార్,రాధ రాజలింగం, కావ్య, మునుగోడు నియోజకవర్గ నాయకులు రవీందర్ రెడ్డి ,జనసేన పార్టీ సమస్థాన్ నారాయణపురం మండల నాయకులు మేగవత్ రాజు(బద్రి )నాయక్ చౌటుప్పల్ మండల అధ్యక్షులు పర్నే శివారెడ్డి, చౌటుప్పల్ పట్టణ అధ్యక్షులు తోర్పునూరీ లింగస్వామి గౌడ్. తదితరులు పాల్గొనడం జరిగింది.



## గిరిజన సంక్షేమ సిఆర్టి ల సమస్యలు పరిష్కరించాలి : టిపిటిఎఫ్

భద్రాచలం , డిసెంబర్ 21 (జనంసాక్షి)
గిరిజన సంక్షేమ విద్యాసంస్థలలో పనిచేస్తున్న కాంట్రాక్టు రెసిడెన్షియల్ టీచర్ల (సిఆర్టి) సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి బుటారి రాజు ఉపాధ్యాయ దర్పిని సంపాదక వర్గ సభ్యులు మునిగడప రామాచారి లు ప్రభుత్వాన్ని కోరారు. ఐటీడీఏ కార్యాలయం ముందు తమ దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోరుతూ సిఆర్టి లు చేస్తున్న ధర్నాకు మద్దతు తెలిపి వారిని ఉద్దేశించి బుటారి రాజు మునిగడప రామాచారిలు మాట్లాడుతూ అధికారం లోకి వచ్చి ఒక సంవత్సరం గడిచి నప్పటికీ నూతన ప్రభుత్వం గత ప్రభుత్వం మాదిరిగానే కాంట్రాక్టు ఉద్యోగులను పట్టించు కోకపోవడం బాధాకరమని, గత ప్రభుత్వ విధా నాలను ప్రస్తుత పాలకులు కూడా కొనసాగిస్తు న్నారని, గిరిజన సంక్షేమ సిఆర్టి లకు రెండు సంవత్సరములు గడిచిన పిఆర్సి బకాయిలు చెల్లించక పోవడం, సుమారు గత ఏడు నెలల నుండి నెలవారి జీతములు విడుదల చేయక పోవడం విచారకరమని, అతి తక్కువ నామ మాత్రపు వేతనంతో పని చేస్తున్న వీరికి నెలనెలా జీతం చెల్లించకపోవడం ప్రభుత్వ సాచివేత ధోరణికి నిదర్శనమని అన్నారు. సరిపడా విద్యాసంస్థలు పనిభారం ఉన్నప్పటికీ వీరి సర్వీసును రెగ్యుల రైజ్ చేయకపోవడం, సమస్యలు పరిష్కరించక పోవడం, వారు పనిచేస్తున్న పోస్టు యొక్క కనీస



వేతనమును చెల్లించకపోవడం, రెగ్యులర్ ఉపాధ్యాయులతో సమానంగా పనిచేస్తున్నప్పటికీ వీరికి అన్ని రకాల ఆర్థిక లాభాలు సౌలభ్యాలు కల్పించక పోవడం ప్రభుత్వ శ్రమదోపిడికి నిదర్శనమని, రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు ఉధృత రూపం దాల్చడానికి ముందే ప్రజా ప్రభుత్వం అని తమకు తామే అభివర్ణించుకుంటున్న పాలకులు సిఆర్టి లతో చర్చలు చేసి వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.



# పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలి తుమ్మల వీరారెడ్డి

చిట్యాల డిసెంబర్ 21(జనంసాక్షి)
అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.చిట్యాల మండల కేంద్రంలోని కా, మేకల లింగయ్య స్మారక భవనంలో జరిగిన సిపిఎం మండల స్థాయి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఇండ్ల కోసం నిర్వహించే సర్వే ప్రకారం గ్రామ సభల ద్వారా లబ్ధిదారుల ఎంపిక చేయాలని కోరారు.సొంత స్థలాలు లేని నిరుపేదలకు ప్రభుత్వమే భూమి కొనుగోలు చేసి ఇళ్ళ నిర్మాణం చేపట్టాలని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల కెటాయింపులో మంత్రి, శాసనసభ్యుల , అధికార పార్టీ నాయకుల జోక్యం కాకుండా కలెక్టర్, అధికారుల సమక్షంలో జరిపిస్తే తగిన న్యాయం జరుగుతుందని తెలిపారు.అరూరి శ్రీను అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, మండల పార్టీ కార్యదర్శి అవిశెట్టి శంకరయ్య, మాజీ జడ్పీ టీ సీ మెంబర్ పామును గుళ్ళ అచ్చాలు, మండల నాయకులు కత్తుల లింగస్వామి, ఐతరాజు నర్సింహా, బొబ్బిలి సుధాకర్ రెడ్డి, కల్లూరి కుమారస్వామి, మెట్టు నర్సింహా,లడే రాములు, ఐతరాజు యాదయ్య, వెంకన్న, రాములు, నరేష్, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

**ప్రతి కుటుంబానికి 20 లక్షల ఎక్స్ గ్రేషియా అందించాలి**

**రమావత్ రవీంద్ర కుమార్ బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు**



దేవరకొండ,డిసెంబర్ 21(జనం సాక్షి)
దేవరకొండలోని పెద్ద దర్గా వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన మృతులు మహ్మద్ హాజీమియా , నబీనా,అబ్దుల్ ఖాదర్ కుటుంబాలను ప్రభుత్వపరంగా ఆదుకోవాలని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం దేవరకొండ పట్టణం లోని ప్రభుత్వ ఆసుపత్రిలో మృతుల కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి 20 లక్షల ఎక్స్ గ్రేషియా అందించాలని,వారి మరణం బాధాకరమని ఆయన అన్నారు.వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని అన్నారు. వారి కుటుంబ సభ్యులకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట బొడ్డు గోపాల్ గౌడ్, రమావత్ తులిసిరాం,సయ్యద్, మైబెల్లి,ఆఫ్రోజ్, బాబా,రియజ్,తదితరులు ఉన్నారు.



# వైభవంగా స్వామివారికి పుష్పార్చన కార్యక్రమం

హుజూర్ నగర్, డిసెంబర్ 21 (జనంసాక్షి):
పట్టణంలోని టీచర్స్ కాలనీలో వేంచేయుచున్న శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి దేవాలయంలో ధనుర్మాస ఉత్సవాలు వైభవంగా జరుగు తున్నాయి. దీనిలో భాగంగా శనివారం పుష్పయాగం జరిగింది. ఈ కార్యక్రమంలో మొదట ప్రాతఃకాలంలో శ్రీకృష్ణ, గోదా, రామానుజ అష్టోత్తరాలు అర్చకులు వేదోక్తంగా చేశారు. తదుపరి మహిళలు తిరుపావై పాశురాలను వీనుల విందుగా గానం చేశారు. సాయంత్రం పల్లకి సేవతో, పూలు, పండ్లతో దేవాలయం చుట్టూ ముమ్మార్ ప్రదక్షణ గావించారు. ఈ సందర్భంగా టీ టీ డి అల్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్టు వారి సారధ్యంలో ముడుంబ దామోదరచార్యులు తిరుప్పావై పాశురం ప్రవచించారు. ప్రకృతి బద్ధమైన జీవి క్రిమి, కీట, పక్షి, పశు జన్మల దాడి భగవదనుగ్రహంచే మానవుడిగా అవతరించాడు అని భక్తులకు వివరించారు. మహిళలు తొమ్మిది రకాల పూలతో, 11 అష్టోత్తర నామాలతో స్వామివారికి, అమ్మవారికి పూలు, పండ్లతో పూజ నిర్వహించారు. గోవింద నామా లతో, జయ జయఖ ధ్వనాలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ పొట్టుముత్తు సోమలక్ష్మి, అర్చకులు పురుషోత్తమ శర్మ, మహిళలు వంకాయల సంధ్య, వరగాని శైలజ, వరగాని మంజుల, వాసా ద్రాక్షాయణి, పెండ్యాల ఉమా, తదితరులు పాల్గొన్నారు.



# అమిత్ షా రాజీనామా చేయాలంటు ప్రజా సంఘాల డిమాండ్

చిట్యాల డిసెంబర్ 21(జనం సాక్షి)
చిట్యాల మండల కేంద్రంలో ఐక్య కార్యచరణ ప్రజాసంఘాల వేదిక ఆధ్వర్యంలో శనివారం మహనీయుల విగ్రహాల వద్ద నల్ల జెండాలు పోస్టర్లతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అంబేద్కర్ ప్రజా సంఘం రాష్ట్ర కార్యదర్శి గ్యార శేఖర్ మాట్లాడుతూ కేంద్రమంత్రి అమిత్ షా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలు వెంటనే వెనక్కు తీసుకొని దేశ ప్రజలందరికీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అమిత్ షా తన పదవికి స్వచ్ఛందంగా రాజీనామా చేయాలని, కేంద్ర ప్రభుత్వం నిజంగా రాజ్యాంగంపై చిత్తశుద్ధి ఉంటే ఆయనను వెంటనే పార్లమెంటు సభ్యత్వాన్ని మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలన్నారు. ఇంతేకాదు ఆయనపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి చటపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు పోకల దేవదాస్, సిపిఎం నాయకులు జిట్ట నగేష్, పానుగుల అచ్చాలు,పోకల అశోక్, బిఆర్ఎస్ నాయకులు పొన్నం లక్ష్మయ్య, ఉప్పలపల్లి నగేష్, కెవిపిఎస్ జిల్లా కమిటీ సభ్యులు గాదె ఎల్లేష్, పంతంగి వెంకన్న, పల్లపు వెంకన్న, మైనార్టీ నాయకులు ఎండి గౌస్, ఇలియాజ్, ముబీన్ తదితర్లు పాల్గొన్నారు.





# ఖైదీలకు ఉచిత న్యాయ సహాయం అందిస్తాం

హుజూర్ నగర్, డిసెంబర్ 21 (జనంసాక్షి):
స్వతహాగా న్యాయవాదిని నియమించుకోవడానికి ఆర్థిక స్తోమత లేని ఖైదీలకు న్యాయ సేవ అధికార సంస్థ తరఫున ఉచిత న్యాయ సహాయ న్యాయవాదిని నియమించి వారికి ఉచిత న్యాయ సహాయం అందిస్తామని సూర్యాపేట జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి శ్రీ వాణి ఖైదీలకు వివరించారు. శనివారం స్థానిక సబ్ జైలును తనిఖీ చేసి ఖైదీలతో ఆమె మాట్లాడుతూ క్షణికావేశం మూలంగా కేసులపాలై సమాజంలో అగౌరవపాలు కావద్దని ఆమె ఖైదీలకు హితవు చెప్పారు. జైలు జీవితం గడపడం మూలంగా జైల్లో ఉన్న వ్యక్తితో పాటుగా అతని కుటుంబం కూడా సమాజంలో చిన్న చూపుకు గురవుతుందని అది వారి మానసిక ప్రవర్తనపై తీవ్ర ప్రభావం కలుగజేస్తుందని ఆమె వివరించారు. కక్షలు, పంతాలు, పట్టింపులు, కర్కశ స్వభావానికి దూరంగా ఉండాలని, ఒక వ్యక్తి నేరం చేశాడా లేదా అనేది న్యాయస్థానంలో రుజువు కాకపోయినప్పటికీ అతని మనస్సాక్షికి ఖచ్చితంగా తెలుస్తుందన్నారు. సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా అనేకమంది ఖైదీలకు ఉచిత న్యాయ సహాయాన్ని ఇప్పటికే అందించామని, భవిష్యత్తులో కూడా అదే వరవడి కొనసాగుతుందని ఆమె తెలిపారు. ఇంకా జైలులో ఏదైనా సమస్యలు ఉంటే తనకు ప్రత్యక్షంగా లేఖ ద్వారా తెలియపరచాలని ఆమె ఖైదీలకు సూచించారు. సబ్ జైలును క్షుణ్ణంగా పరిశీలించిన ఆమె సబ్ జైలు నిర్వహణ, పచ్చదనం పరిశుభ్రత పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, మంత్రి ప్రగడ సుందర రాఘవరావు, రామినేని వెంకటేష్, జిల్లా ఉచిత న్యాయ సహాయ న్యాయవాదులు సత్యనారాయణ పిల్లై, వెంకటరత్నం, భట్టిపల్లి ప్రవీణ్, సబ్ జైల్ సూపరింటెండెంట్ మంగ్తా నాయక్, జైల్ సిబ్బంది మంత్రి ప్రగడ సీతా రామచంద్రరావు, ప్రవీణ్, రామకృష్ణ, సైదిరెడ్డి, మౌలాబి, శారద, న్యాయ సేవా అధికార సంస్థ సిబ్బంది కవిత, సుశీల, జానయ్య, పారా లీగల్ వాలంటీర్లు ఖాసీం, అమల తదితరులు పాల్గొన్నారు.

# వైజ్ఞానిక ప్రదర్శనలో నేరేడుచర్ల హైస్కూల్‌కు ద్వితీయ బహుమతి



నేరేడుచర్ల,డిసెంబర్ 21 (జనంసాక్షి):
జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో కోదాడ కెసిఆర్ హైస్కూల్ లో నిర్వహించిన జిల్లా వైజ్ఞానిక ప్రదర్శనలో "సహజ సిద్ధ వ్యవసాయ" విభాగంలో జిల్లాస్థాయి ద్వితీయ బహుమతిని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల విద్యార్థులు బి.చెన్నకేశవులు,వి.నవీన్ లు గెలుపొందిన సందర్భంగా వారిని ప్రధానోపాధ్యాయుడు బట్టు మధు, ఉపాధ్యాయులు అభినందించారు. విద్యార్థుల గైడ్ టీచర్ బి.భానుమతి, సైన్స్ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులను అభినందించారు. అనంతరం జరిగిన తల్లిదండ్రుల సమావేశంలో ఆహారోత్సవం పురస్కరించుకొని మంచి ఆహారపు అలవాట్లు పెంపొందించేందుకు పోషకాలు ఉన్న వంటకాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సైదులు, రషీద్ ఖాన్, జానకి రాములు, శౌరి,వెంకటేశ్వరరావు, జానయ్య, వెంకటరెడ్డి, బికోజి,యాదగిరి,రామ్మూర్తి, బాలు,శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాసరావు, షేక్ లాల్, విజయలక్ష్మి,సరస్వతి, వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు.



## దేవరకొండలో ఘోర రోడ్డు ప్రమాదం.. ముగ్గురు దుర్మరణం



దేవరకొండ, డిసెంబర్ 21 (జనంసాక్షి) దేవరకొండ పట్టణంలోని హాజ్రాత్ హాజీ హాఫెజ్ మొహమ్మద్ దుర్వేష్ ఖాద్రి ఖాదర్ షా వలి దర్గా (పెద్ద దర్గా) వద్ద ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది.అతివేగంతో దూసుకెళ్లిన డీసీఎం నిద్రమత్తులో అదుపుతప్పడంతో అక్కడికక్కడే ముగ్గురు దుర్మరణం పాలయ్యారు. మరికొందరికి తీవ్ర గాయాలు అయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసు శాఖ ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాలను దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం టిఎస్ 07 యుఈ 3787 డీసీఎంను స్వాధీనం చేసుకొని, డ్రైవర్ను అదుపులోకి తీసుకున్నారు.స్థానికులు దర్గా ముతవల్లిలు తెలిపిన వివరాల ప్రకారం గురువారం,శుక్రవారం గంధము మరియు ఉర్సు పురస్కరించుకొని ఎర్రారం నుండి భక్తులు గ్రామస్తులు దర్గా వద్దకు వచ్చి మొక్కులు చెల్లించుకోవడం జరుగుతుంది అని తెలిపారు.ఉర్సు ఉత్సవాలు ముగించుకొని ఇంటికి బయలుదేరే సమయంలో శనివారం తెల్లవారుజామున మల్లేపల్లి నుంచి దేవరకొండ వస్తున్న డీసీఎం నిద్రమత్తులో జనాల మీదికి దూసుకువెళ్ళింది. అక్కడున్న ఓ మహిళా, ఇద్దరు పురుషులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ రోడ్డు ప్రమాదంలోని మృతులంతా ఒకే గ్రామానికి చెందినవారిగా తెలిపారు.దర్గా వద్ద కొబ్బరికాయల వ్యాపారం చేసే షేక్ హాజీమియా (55), ఎర్రారంకు చెందిన నభినా (23), నాగర్ కర్నూల్ జిల్లా మేడిపూర్ కు చెందిన యువకుడు అబ్దుల్ ఖాదర్ (18) మరణించగా, అబ్దుల్ ఖాదర్ తండ్రి అన్వర్ కి తీవ్ర గాయాలయ్యాయి. స్థానిక ఏరియా ప్రభుత్వ ఆస్పత్రిలో పోస్టుమార్టం చేసి మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పచెప్పారు.పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## బిల్లును చెల్లించిన స్టార్టర్లు ఇవ్వని విద్యుత్ అధికారులు

**ఆన్లైన్లో బిల్లులు కడితే మేమున్నవెందుకు అంటున్న అధికారులు**

**వ్యవసాయ మోటార్ల రైతుల స్టాటర్లు తీసుకెళ్తున్న అధికారులు**

**బిల్లు కట్టిన మామూలు ఇవ్వాలంటూ రైతులను వేధింపులు**

ఆత్మకూర్ ఎస్. డిసెంబర్ 21 (జనంసాక్షి):
రైతు రాజ్యం అని చెప్పుకుంటున్న ప్రభుత్వాలు రైతుల ఓట్లను ఆకర్షించే క్రమంలో ఒకవైపు ఊక దంపుడు ఉపన్యాసాలు ఇస్తూ మరోవైపు బిల్లులు వసూలు చేయాలంటూ విద్యుత్ అధికారులను రైతుల మీదికి దాడుల కు ఉసిగొల్పుతున్నారు. ఇదే అదును గా రైతులు బిల్లును చెల్లించిన విద్యుత్ మోటార్ల స్టార్టర్లు ఎత్తుకెళ్లి మామూలు ఇవ్వనిదే స్టార్టర్లు ఇవ్వని సంఘటన ఆత్మకూరు మండలం పాతర్ల పాడు గ్రామంలో గత మూడు రోజులుగా కొనసాగుతుంది. ఒక ట్రాన్సఫర్ పై 20 కనెక్షన్లు ఉండగా అందులో సగానికి పైగా అక్రమ కనెక్షన్లు దర్శనమిస్తున్నాయి. అక్రమ కనెక్షన్ల వారు ప్రభుత్వానికి చెల్లించాల్సిన బిల్లును చెల్లించకుండా అధికారులకు నెల మామూలు ఇవ్వడంతో వారి కనెక్షన్ తొలగించకుండా రెగ్యులర్ గా బిల్లు చెల్లించే వారినిచేతి వాటం కోసం వేధిస్తున్నట్లు రైతులు ఆరోపిస్తున్నారు. గత రెండు రోజులుగా పాతర్లపాడు గ్రామంలో హరిబాబు అనే రైతు కు చెందిన రెండు స్టార్టర్లను తొలగించి తీసుకెళ్లిన విద్యుత్ అధికారులు శనివారం రైతు ఆన్లైన్లో బిల్లులు చెల్లించినప్పటికీ ఆన్లైన్లో బిల్లు చెల్లిస్తే మాకు రావాల్సిన మామూలు సంగతి ఏమిటి అని స్టార్టర్ ఇవ్వకుండా వేధిస్తున్నట్లు రైతు హరిబాబు ఆరోపించాడు. గ్రామంలో ప్రతి ట్రాన్స్ఫార్మర్ కు ఏళ్ల తరబడి అక్రమ కనెక్షన్లు కొనసాగుతున్నాయని ఇవన్నీ అధికారులకు చేతివాటాలతో నిర్వహిస్తున్నారని ఇది అడిగినందుకే ఇబ్బందిగా గురి చేస్తున్నారనీ హరిబాబు ఆరోపించారు. ఉన్నతాధికారులు గ్రామంలో పర్యటించి అక్రమ కనెక్షన్ లపై చర్యలు తీసుకొని సక్రమంగా బిల్లులు చెల్లించే రైతుల ను ఆదుకోవాలని కోరారు.



## టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

కొండమల్లేపల్లి, డిసెంబర్ 21 జనంసాక్షి :
ఈనెల 28 29 30 తేదీలలో నల్లగొండలో నిర్వహించే టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర ఆరో మహా సభలను విజయవంతం చేయాలని టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బక్కా శ్రీనివాస చారి పిలుపునిచ్చారు.మండల విద్యాధికారి రమావత్ నాగేశ్వరరావు చే పోస్టర్ ఆవిష్కరణ చేసిన అనంతరం అయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వ విద్యారంగం దశ, దిశను మార్చే విధంగా ఈ మహాసభలు జరుగుతున్నాయని అన్నారు. 28వ తేదీన ఉదయం విద్యా సదస్సు నిర్వహిస్తున్నామని ఈ సదస్సులో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జిల్లాలోని ఎంపీలు, ఎమ్మెల్యేలు పాల్గొంటారని అన్నారు.అదేవిధంగా విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి ప్రముఖ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ పాల్గొంటున్నారని అన్నారు. మొదటిరోజు సుమారు 5000 మంది ఉపాధ్యాయులు పాల్గొంటారని మిగిలిన రెండు రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఎంపిక చేయబడిన ప్రతి నిధులు 600 మంది పాల్గొంటారని అన్నారు. ఈ రాష్ట్ర మహాసభ ల సందర్భంగా ఎగ్జిబిషన్ కల్చరల్ యాక్టివిటీస్ ఉంటాయని అన్నారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఎస్. భాను ప్రకాష్, మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు సంజీవ్ కుమార్, చిన్న ముత్యాలు, నజీర్, శ్రీదేవి, శోభారాణి, కోటయ్య నరేందర్, శ్రీధర్ మధుసూదన్, నాగార్జున, సుధాకర్ తదితరులు పాల్గొన్నారని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## కార్మిక నాయకులను అక్రమ అరెస్టులు చేయడం సరైనది కాదు

### సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను




హుజూర్ నగర్, డిసెంబర్ 21 (జనంసాక్షి):
మున్సిపాలిటీ కార్మికుల సమస్యలపై హైదరాబాదులో జరుగుతున్న ధర్నాను జయప్రదం చేయుట కొరకు వెళుతున్న కార్మిక నాయకులను అక్రమ అరెస్టులు చేయడం సరైనది కాదని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను అన్నారు. శనివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరెస్టులకు భయపడబోమని కార్మికుల సమస్యల పరిష్కారానికై నిరంతరం సిఐటియు నిలబడుతుందని, కరోనా సమయంలో ప్రాణాలను సైతం లెక్కచేయక పనిచేసిన మున్సిపల్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, మున్సిపల్ కార్మికులను రెగ్యులరేషన్ చేయాలని, శానిటైజర్ మౌలిక వసతులు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చింతకాయల సీతయ్య, శీతల చందు, ఏర్ల ప్రసాదు, మలకలపల్లి వీరయ్య, ఆత్కూరు వెంకట్, బి. నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీనివాస రామానుజన్ జయంతి

కనగల్లు. డిసెంబర్ 21 (జనం సాక్షి). శ్రీనివాస రామానుజన్ జయంతిని కనగల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఆయన జయంతి సందర్భంగా పాఠశాలలో క్విజ్ వ్యాసరచన పోటీలను నిర్వహించి ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రి నేత్ర వైద్య నిపుణులు డాక్టర్ పుల్లారావు ముఖ్యఅతిథిగా హాజరైసొంత ఖర్చులతో బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విద్యా భార్గవి కరుణాకర్ వింజమూరు శ్రీనివాస్ వాకుల రాణి శ్రీరాములు ఆశ్ర విద్యార్థులు పాల్గొన్నారు.

## ఔట్ సోర్సింగ్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

దేవరకొండ,డిసెంబర్ 21(జనం సాక్షి)
నల్గొండ జిల్లా ,పీఏ పల్లి మండలం ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో ఖాళీగా ఉన్న (2) స్టాఫ్ నర్స్ పోస్టులను భర్తీ చేసేందుకు అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో తెలిపారు. ఔట్ సోర్సింగ్ పద్ధతిలో పని చేసేందుకు ఆసక్తి ఉన్న పీఏ పల్లి మండలం లేదా చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన స్థానిక అభ్యర్థులు ఈ పోస్టులకు అర్హులని తెలిపారు.అలాగే అభ్యర్థులు జనరల్ నర్సింగ్ లేదా బిఎస్సీ నర్సింగ్ పూర్తి చేసి ఉండాలని, 18 నుండి 35 సంవత్సరాల లోపు వయసున్న అభ్యర్థులు ఇందుకు అర్హులని,పోస్టుల భర్తీ లో మహిళా అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి,మండల ప్రత్యేక అధికారి,ఆర్డిఓ, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం డాక్టర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండల స్థాయి కమిటీ ఈ పోస్టులకు అభ్యర్థులను ఎంపిక చేస్తుందని, ఎంపికైన అభ్యర్థులు ఔట్ సోర్సింగ్ పద్ధతిన నెలకు 19500/- రూపాయల వేతనంతో పనిచేయాల్సి ఉంటుందని , పి ఏ పల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం ఆవరణలోని క్వార్టర్స్ లోనే నివాసం ఉండాల్సి ఉంటుందని తెలిపారు.పై నిబంధనలకు కట్టుబడి పని చేసేందుకు ఆసక్తి, అర్హత ఉన్న అభ్యర్థులు పై 2 స్టాఫ్ నర్స్ పోస్టులకు ఈ నెల 31 లోగా పి ఏ పల్లి మండల ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం వైద్యాధికారికి దరఖాస్తు చేసుకోవచ్చని ఆమె తెలిపారు.

## ఘనంగా జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు..



చింతపల్లి డిసెంబర్ 21(జనం సాక్షి)
చింతపల్లి మండల కేంద్రంలోని వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకల సందర్భంగా వృద్ధులకు పండ్లు, బ్రెడ్,బిస్కెట్స్, పానగంటి రాము,25 కేజీల బియ్యన్ని భోగరాజు మధుసుధన్ అందజేశారు. ఈ కార్యక్రమంలో, చాట్ల కిషన్, కొప్పుల రామకృష్ణ, పాల్గొన్నారు.

## దుర్గ భవాని స్కూల్లో మ్యాథమెటిక్స్ డే

హుజూర్ నగర్, డిసెంబర్ 21 (జనంసాక్షి):
హుజూర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని దుర్గ భవాని (ఆర్కిడ్) స్కూల్ లో మ్యాథమెటిక్స్ డే సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులు చార్ట్ పై వివిధ ఆకృతుల్లో తయారుచేసి చక్కని ప్రతిభ కనబరిచారని స్కూల్ కరస్పాండెంట్ గెల్లి రవి అన్నారు. శనివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులు ఛార్ట్స్ పై వివిధ ఆకృతుల రూపాల్లో డ్రాయింగ్లో వేసి తమ తమ ప్రతిభను వ్యక్తపరిచారు. విద్యార్థులు తమలో దాగివున్న సృజనాత్మక శక్తిని బయటికి తీసి తమ ప్రతిభను కనబడుచడం గొప్ప విషయం అన్నారు. ప్రతి విద్యార్థి కూడా చదువుల్లో కూడా రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# మానవ సేవే మాధవ సేవ..: ఆదివాసీలకు వికాస తరంగిణి వితరణ..





చర్ల, (జనంసాక్షి ):
ఆపదలో ఉన్న పేదవారికి ఆపన్న హస్తం అందించడం మానవ ధర్మమని.. మానవసేవే మాధవ సేవగా భావించి వికాస తరంగిణి సేవా మార్గంలో ముందుకు సాగుతుందని కొత్తగూడెం వికాస తరంగిణి అధ్యక్షురాలు రమాదేవి పేర్కొన్నారు. కొత్తగూడెం వికాస తరంగిణి ఆధ్వర్యంలో మండలం లోని అత్యంత మారుమూల బక్క చింతలపాడు గ్రామంలో ఆదివాసీలకు దాదాపు రూ. 80 వేల విలువైన రగ్గులు, దుస్తులు, చీరలను పంపిణీ చేశారు. గ్రామంలో శనివారం చర్ల మండల వికాస తరంగిణి అధ్యక్షులు గుంజి పురుషోత్తం అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కొత్తగూడెం వికాస తరంగిణి శాఖ వితరణగా నిలిచింది. గ్రామంలో జరిగిన ఈ కార్యక్రమంలో దాదాపు రూ. 80,000 విలువైన చీరలు, దుస్తులు, రగ్గులను ఆదివాసీలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొత్తగూడెం వికాస తరంగిణి అధ్యక్షురాలు రమాదేవి మాట్లా డారు. వికాస తరంగిణి ఎన్నో గ్రామాలలో అనేక సేవా కార్యక్రమాలను చేపట్టిందని వివరించారు. జీవితంలో సేవ చేయడం మహాభాగ్యం అన్నారు జీవితం కరిగే ముంచని... దానిని నలుగురికి పంచడం ద్వారానే ఆ జీవితానికి సార్ధకత చేకూరుతుందన్నారు. రానున్న రోజుల్లో జిల్లాలో మారుమూల ప్రాంతాల పేద ప్రజలకు మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని వివరించారు. ఈ సందర్భంగా వికాస తరంగణి సభ్యులు మాట్లాడారు. ఇంత మారుమూల ప్రాంతంలోని ఆదివాసీలకు సేవలందించడం ఎంతో సంతృప్తిని ఇస్తుందని పేర్కొన్నారు. దాతలు తాటిపల్లి శంకర్ బాబు, బోగా శ్రీనివాస్, అన్నవరపు విద్యాసాగర్, కుదుమూరి శ్రీనివాస్, లగడపాటి రమేష్ లు అందించిన వీటిని ఆదివాసీలకు పంపిణీ చేశారు. వికాస్ తరంగిణి బాధ్యులు శ్యామ్, శంకర్, మానికరావు అశోక్, మల్లికార్జున్, వి వి రమణ తదితరులు పాల్గొన్నారు..



## వి ఎం బంజర్‌లో ముమ్మరంగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే

పెనుబల్లి, డిసెంబర్, 21(జనంసాక్షి)
పెనుబల్లి మండలం వీఎం బంజర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే ముమ్మరంగా కొనసాగుతుంది, ఈ సందర్భంగా

శనివారం గ్రామపంచాయతీ పరిధిలోగల బుడగ జంగం కాలనీ లోఅధికారులు నిర్వహిస్తున్న సర్వే ను ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు పరిశీలించడం జరిగింది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పంపిణీలో భాగంగా ఇంటి స్థలం ఉండి ఇల్లు కట్టుకోలేని నిరుపేదల కోసం ప్రభుత్వం 5 లక్షల ఆర్థిక సహాయం అందజేస్తుందని తెలిపారు,

ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని, రాబోవు స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపుకు అందరూ కృషి చేయాలని ఈ సందర్భంగా కోరడం జరిగింది, ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రవి ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు మిట్టపల్లి కిరణ్ కుమార్, మేకతోట్టి కాంతయ్య, గోగినేని రమేష్, వంగా నిరంజన్ గౌడ్, భూక్య రాజబాబు, తేజావత్ బాజీ నాయక్, చదరసుపల్లి రామారావు, భూక్య కృష్ణకాంత్, పంచాయతీ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## చింతగుప్పలో న్యాయ అవగాహన సదస్సు

చర్ల (జనంసాక్షి):
చర్ల మండలంలోని చింతగుప్ప గ్రామంలో భద్రాచలం మండల లీగల్ సెల్ అథారిటీ చైర్మన్ భద్రాచలం ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శివ నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొని చింతగుప్ప గ్రామంలో న్యాయఅవగాహన సదస్సుతో పాటు పేద ప్రజలకు మెడికల్ క్యాంపును ఉచిత వైద్య సేవలు అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు న్యాయ సేవలను అందుబాటు లోకి తీసుకురావడమే ఈ సదస్సు ముఖ్య ఉద్దేశమని.. ప్రజలు నేరుగా భద్రాచలం కోర్టుకి సొంతంగా ఎవరి అనుమతులు లేకుండా కోర్టుకు వచ్చి తమ యొక్క సమస్యల పైన దరఖాస్తులు మాకు తెలియపరచాల్సిన వాటిని మాట్లాడి సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తామని న్యాయపరమైన సమస్యలతో పాటు గ్రామంలో ఉన్నటువంటి అనేక సమస్యలను కూడా పరిష్కారం తీసుకెళ్తామని ప్రజలకు తెలియజేశారు అదేవిధంగా ప్రతి శనివారము ప్రజల కోసం పరిపాలించే కోర్టులుగా ఆ రోజుపై ఇస్తామని ప్రజలందరూ ఈ యొక్క మండల లీగల్ అథారిటీ సేవలను ఉపయోగించుకోవాలని ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం న్యాయవాదులు రావి రామ్మోహన్ రావు, పారాల వెంకటేశ్వర్లు, పేరాల నాగరాజు, సత్యనారాయణ లీగల్ ఐడి కౌన్సిల్ భాష్యం శారద, న్యాయవాదులు దాట్ల సంధ్య, రమేష్, సాధన పల్లి సతీష్, జగదీష్ తిరుమలరావు, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.





## ఉపాధ్యాయులు లేరని నిరసన వ్యక్తం చేసిన కేజీబీవీ విద్యార్థులు

**విద్యార్థులకు మద్దతుగా నిలిచిన, ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకులు**

**కేజీబీవీ ఉపాధ్యాయుల డిమాండ్లు న్యాయమే**

జూలూరుపాడు డిసెంబర్ 21జనంసాక్షి
తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సమగ్ర శిక్ష ఉద్యోగులు సుమారు గత 15 రోజుల నుండి సమ్మె చేపట్టారు. ఈ నేపథ్యంలో జూలూరుపాడు కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలిక పాఠశాల ఉపాధ్యాయులు సైతం ఈ సమ్మెలో పాల్గొనడంతో విద్యార్థులకు విద్య బోధన చేసేవారు లేక విద్యకు దూరమవుతున్న పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో శనివారం ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ సంఘాల ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి పాఠశాల ముందు నిరసన వ్యక్తం. ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమ్మెలో ఉండడం వల్ల విద్యార్థులకు ఎలాంటి తరగతులు కొనసాగడం లేదని, పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో ఉపాధ్యాయులు సమ్మెలో పాల్గొంటున్న నేపథ్యంలో విద్యార్థులు అయోమయ పరిస్థితుల్లో ఉన్నారని వారు ఆరోపించారు. కస్తూరిబా పాఠశాలలో 6 వ తరగతి నుంచి 12వ తరగతి విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని, గత కొన్ని రోజుల క్రితమే రాష్ట్ర ప్రభుత్వం ఇంటర్, పదవ తరగతి పరీక్షలు షెడ్యూల్ విడుదల చేయడం జరిగిందని, ఈ సమయంలో ఉపాధ్యాయులు లేకపోతే విద్యార్థులకు పాఠాలు ఎవరు బోధిస్తారని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందించి సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయమైన సమస్యలను పరిష్కరించి, వారు విధుల్లో చేరే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోమండల నాయకులు అనిల్, బాలాజీ ,సాయి, తేజ తదితరులు పాల్గొన్నారు.

## సాంప్రదాయబద్ధంగా కుటుంబ సభ్యులఆధ్వర్యంలో పొంగులేటి రాఘవరెడ్డి వర్ధంతి వేడుకలు



కల్లూరు డిసెంబర్ 21(జనం సాక్షి) మండల పరిధిలోని నారాయణపురంలో రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తండ్రి పొంగులేటి రాఘవరెడ్డి 7వ వర్ధంతి సందర్భంగా నారాయణపురం గ్రామంలో రాఘవరెడ్డి స్మృతి వనం వద్ద కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో శనివారం సాంప్రదాయబద్ధంగా ప్రత్యేక పూజలు నిర్వహించి ఘనంగా నివాళు లర్పించారు. రాఘవ రెడ్డి తనయుడు , మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాధురి దంపతులు, ఆయన సోదరుడు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి శ్రీలక్ష్మి దంపతులతో పాటు సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టారాగమయి దయానంద్, ఎంపీ రామసాయం రఘురాం రెడ్డి, రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్, ఏం సి చైర్మన్ భాగం నీరజా ప్రభాకర్ చౌదరి , డిసిసిబి డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య, అంకిరెడ్డి సత్యనారాయణరెడ మాజీ ఎంపీటీసీ కుక్క నాగమణి ,కీసర మోహన రెడ్డి, తదితరులు నివాళులర్పించారు. అదేవిధంగా వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ధారావత్ మోహన్ నాయక్, నోటి కృష్ణారెడ్డి, గుగులోతు ప్రసాద్, బొల్లం శంకర్ గౌడ్, మందపాటి రవీందర్ రెడ్డి, ధారావత్ రవికుమార్, యాస వెంకటేశ్వరరావు, బొల్లం రామారావు, పొంగిలేటి అభిమానులు, కార్యకర్తలు పార్టీ శ్రేణులు స్వర్గీయ రాఘవరెడ్డి వర్ధంతి వేడుకల్లో పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

## తమిళనాడు కాంచి క్షేత్రంలో భగవన్నామ సంకీర్తన



కామేపల్లి,డిసెంబర్ 21(జనం సాక్షి):
శ్రీ అవధూతేంద్ర భక్తమండలి ఆధ్వర్యంలో తమిళనాడులోని కాంచీపురం క్షేత్రంలోని శ్రీశ్రీశ్రీ విజయేంద్ర సరస్వతి స్వామి పీఠం నందు హరే రామ నామ సంకీర్తన సప్తాహం శనివారం నుండి ప్రారంభమైనాయి స్థానిక పక్క మండల ఆధ్వర్యంలో అయోధ్య మధురా మాయ కాశీ కాంచి అవంతిక ద్వారావతి చేయవా సప్తాయిచే మోక్షదాయక అను సప్త మోక్షపురులలో హరే రామ నామ సంకీర్తన చేసేందుకు భక్తమండలి పూనుకుంది దీనిలో భాగంగా ద్వారక మధుర హరిద్వార్ ఉజ్జయినిలలో సప్తహాలు పూర్తి చేసుకొని నేడు అష్టాదశ శక్తి పీఠాల్లో ఒకటైన కంచి క్షేత్రం లో శంకరమఠం నందు హరే రామ సప్తాహం ప్రారంభించారు ఇలాంటి మహత్తర కార్య క్రమంలో సుమారు 60 మందికి పైగా భక్త మండల సభ్యులు పాల్గొనటం గ్రామస్తులు చేసుకున్న పుణ్యం గా భావిస్తున్నారు ఈ కార్యక్రమంలో భక్త మండలి అధ్యక్షులు గోట్టుపర్తి శివాజీ మాతాజీ కేశగాని నాగేష్ జక్కుల మనోజ్ తో పాటు అనేకమంది భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఒత్తిళ్ల నుంచి విముక్తి కోసం ధ్యానం..

**-సుమారు 1000 మంది విద్యార్థులతో ధ్యాన కార్యక్రమం.**

**-మెరుగైన సమాజం కోసం ధ్యానం- బాలకృష్ణ..**

**-ఘనంగా ప్రపంచ ధ్యాన దినోత్సవం**
















మణుగూరు, డిసెంబర్ 21 (జనం సాక్షి):
జీవితంలో సమాజంలో పెరుగుతున్న ఒత్తిళ్లు అధిగమించేందుకు పరస్పర సంబంధాలు, విశ్వాసాన్ని, ఆర్థిక సమస్యలను చవిచూస్తోంది, వీటన్నింటినీ ధ్యానం సమగ్ర పరిష్కారం చూపిస్తుందని హాట్ ఫుల్ నెస్ కోఆర్డినేటర్ బి బాలకృష్ణ అన్నారు. శనివారం ప్రపంచ ధ్యాన దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల ,కళాశాలల్లో, కార్యాలయంలో ధ్యాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... మానసిక శారీరక ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ధ్యానం ఎంతో సహకరిస్తుంది. దీన్ని గుర్తించిన ఐక్యరాజ్యసమితి డిసెంబర్ 21న ప్రపంచ ధ్యాన దినోత్సవం గా ప్రకటించింది. ధ్యానం వల్ల మానసిక ఆరోగ్యంతో పాటు శారీరక ఆరోగ్యాన్ని దృఢంగా చేస్తుంది. రోజువారి జీవితములో ఎదురవుతున్న ఒత్తిళ్ళను తగ్గించడంతోపాటు మానసిక ప్రశాంతతను పెంపొందిస్తుంది.

**ధ్యానం అంటే ఏమిటి:**

ధ్యానం అంటే ఏకాగ్రత శ్వాస మీద ధ్యాస ఉంచడమే దీని ముఖ్య ఉద్దేశం మనకు వచ్చే ఆలోచనలను అధిగమించి ఒకే అంశంపై కేంద్రీకరించి ప్రశాంతంగా ఉండటం. ఏకాగ్రతతో ఒకే అంశంపై ఆలోచించడం వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుంది. దీనివల్ల ఒత్తిడి తగ్గిస్తుంది. బిపి షుగర్ హృదయ సంబంధిత వ్యాధులు రాకుండా నివారించుకోవచ్చు. విద్యార్థులకు మేధాశక్తి మెరుగుపడుతుంది.
మణుగూరు మండలంలోని గ్రేస్ మిషన్ పాఠశాల, శ్రీ విజ్ఞాన్ హై స్కూల్, సిద్ధార్థ ఒకేషనల్ జూనియర్ కళాశాల, గ్రేస్ మిషన్ ఐటిఐ కళాశాల సీతారామ దేవాలయం ఎంవి టీ సీ కార్యాలయంలో సుమారు 1000 మందికి పైగా విద్యార్థుల చేత ధ్యానం చేయించడం జరిగింది. ఈ ప్రత్యేక రోజు కాకుండా ప్రతిరోజు ధ్యానం చేయటం పిల్లలకి మేధాశక్తి పెద్దలకు ఉద్యోగం నుంచి ఒత్తిడి తగ్గిస్తుంది.
ఈ కార్యక్రమంలో ఏ సుబ్బలక్ష్మి బి సంధ్య బి కనకలక్ష్మి ఏ రామలక్ష్మి బి. సూర్య కళ జి రామచందర్ ఏ సత్యం పి సుబ్రహ్మణ్యం విజయలక్ష్మి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# బాపూజీ నగర్ లో ఘనంగా సెమీ క్రిస్టమస్ వేడుకలు

**-శాంతియుత సహజీవనమే క్రిస్మస్ సందేశం..**

**-మాదిగ జేపీసీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి సిద్దెల తిరుమలరావు**

మణుగూరు, డిసెంబర్ 21 (జనంసాక్షి):
మణుగూరు మండలం బాపూజీ నగర్ లో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం మాదిగ జేఏసీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి సిద్దెల తిరుమలరావు ఆధ్వర్యంలో పశువుల పాకలో ఆయన జన్మించినట్లు చాటిన నక్షత్రం తో పాటు రంగురంగుల విద్యుద్దీపాలను ఏర్పాటు చేసి పాస్టర్లు డేవిడ్ , ఇసాక్, పరంజ్యోతి, గ్రేస్ మిషన్ స్కూల్ ఇన్చార్జి పుల్లారావు, శిరీష, సామెల్ ఏసుక్రీస్తును ఆరాధిస్తూ భజనలు కీర్తనలు పాడారు. జన్మదిన విశిష్టతను వివరించారు. అనంతరం కేక్ కట్ చేసి పేద ప్రజలకు కేక్ తో పాటు అల్పాహారం పొట్లాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ముందుగా క్రిస్మస్ పర్వదిన సందర్భంగా క్రైస్తవులం దరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. శాంతియుత సహ జీవనమే క్రిస్మస్ సందేశమని క్రీస్తు జనన సంద్దేశాన్ని మానవాళికి అందించారు. క్రిస్మస్ వేడుకలను పురస్కరించు కొని దేవుని కుమారుని జన్మదినం లోక రక్షకునికి ఆత్మీయ స్వాగతం పలికారు. పశువుల పాకలో బాల ఏసు కీర్తనలు నిర్వహించారు. ఈ సందేశ కర్యక్రమంలో దైవ సెవకులు నేహాన్య, ఆనంద్, బోయిల్ల రమణయ్య, చేపల మడుగు అంజయ్య, గం గాధర్ మహారాజు, పి. రాజు, కే. వేణు తో పాటు అనేక మంది క్రీస్తు ప్రభోదకులు పాల్గొన్నారు.

## సింగరేణి దినోత్సవ వేడుకల ఏర్పాట్ల పరిశీలన



ఇల్లందు డిసెంబర్ 22(జనంసాక్షి):
ఈ నెల 23 న సింగరేణి దినోత్సవం సందర్భముగా బ్లాక్ డైమెండ్ స్టేడియం, జే.కే. కాలనిలో నిర్వహించు వేడుకల ప్రదేశాన్ని ఏరియా జియం ఈసం కృష్ణయ్య ఈ రోజు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివిధరకాల సాంస్కృతిక కార్యక్రమాలు, వివిధరకాల స్టాల్స్, తెలంగాణా రుచులతో కూడిన స్టాల్స్, సింగరేణి పుట్టినిల్లు చరిత్ర ఫోటో ప్రదర్శన నిర్వహిస్తున్నామని వాటికీ తగినవిధంగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని అలాగే వేదిక ఏర్పాట్లు, పార్కింగ్ సౌకర్యం, సాంస్కృతిక కార్యక్రమాలు, త్రాగునీరు, షామీయానాలు, అంబులెన్స్, ప్రధమ చికిత్స కోసం డాక్టరు, సిబ్బంది ఏర్పాటు, తగిన ఏర్పాట్లు చేయవలసిందిగా సంబందిత అధికారులకు సూచించారు.



## దివ్యాంగుడైన శివకృష్ణ ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

### మండల తహసిల్దార్ సిహెచ్ సుధాకర్

కామేపల్లి,డిసెంబర్ 21 (జనం సాక్షి):-కామేపల్లి మండల కేంద్రానికి చెందిన దివ్యాంగుడైనపూజల శివకృష్ణ పి హెచ్ డి తో పాటు మరెన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని తద్వారా అందరికీ మార్గదర్శకుడు కావాలని మండల తాసిల్దార్ అన్నారు శనివారం మండల కేంద్రంలో కామేపల్లి గ్రంథాలయం శాఖవారు ఇటీవల ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమంలో బయాలజీలో డాక్టరేట్ సాధించిన పూజల శివకృష్ణను గ్రంధాల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా వచ్చిన తాసిల్దార్ సిహెచ్ సుధాకర్ మాట్లాడుతూ పేదరికంలో ఉంటూ దివ్యాంగుడైన ప్పటికీ కుటుంబ సభ్యులు ఉపాధ్యాయులుస్థానికుల ప్రోత్సాహంతో అన్నిటినీ అధిగమించి తాను అనుకున్న లక్ష్యాన్ని సాధించటం ఎంతో అభినందనీయమని అలాగే మునుముందు కూడా తను అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని సూచించారు ఈ కార్యక్రమంలో కామేపల్లి మండల గ్రంథాలయ శాఖ లైబ్రరియన్ లలిత కుమారి జర్నలిస్ట్ సామాజికవేత్త చిరుమల రమేష్ గ్రామస్తులు పోలూరి రామచంద్రయ్య దీవెల నరసింహా రావు సాంబశివరావు అళ్ల రాము తదితరులు పాల్గొన్నారు అభినందించారు

## మాదకద్రవ్యాల దుష్ఫలితాలపై అవగాహన సదస్సు

బోనకల్ ,డిసెంబర్ 21 (జనం సాక్షి): బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ఎన్ఎస్ఎస్ యూనిట్ , యాంటీ నార్కోటిక్ కమిటీ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల సేవనం దుష్ఫలితాలపై అవగాహన సదస్సును కళాశాల ప్రిన్సిపల్ నళిని శ్రీ అధ్యక్షతన శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోనకల్ ఎస్సై కె మధుబాబు హాజరయ్యారు .ఈ సందర్భంగా ఎస్సై మధుబాబు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మాదకద్రవ్యాల సేవనం వలన కలిగే దుష్ఫలితాలను వివరించారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు అలవాటు పడద్దని వాటికి అలవాటు పడితే ఆరోగ్యపరంగా, వ్యక్తిగతంగా కుటుంబ పరంగా, ఆర్థికపరంగా సామాజికపరంగా అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. పొగాకు గుట్కా మద్యపానం లాంటి వ్యసనాలకు అలవాటు పడితే వాటికి బానిసలుగా మారి ఎంతో విలువైన భవిష్యత్తును కోల్పోవాల్సి వస్తుందని అన్నారు. విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని స్నేహితులు ఎవరైనా మాదకద్రవ్యాల ఉచ్చులో చిక్కుకుంటే పెద్దలకు తెలియజేయాలన్నారు. అదేవిధంగా టోల్ ఫ్రీ నెంబర్ 1908 గురించి ప్రిన్సిపల్ నళిని శ్రీ విద్యార్థులకు అవగాహన కల్పించారు . ఎఫర్ట్ సంస్థ ప్రతినిధులు విజయకుమార్, కొండలరావు కూడా విద్యార్థులకు పలు సూచనలు చేశారు . ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు జోనాతన్ బాబు, యాంటీనార్కోటిక్ కమిటీ కౌన్సిలర్లు రామకృష్ణ, లక్ష్మీకాంతం, తిరుపతిరావు, ప్రియ కుమార్ రెడ్డి, ఇతర అధ్యాపక , అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు ,పోలీస్ శాఖ సిబ్బంది , ఎఫర్ట్ సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




## హెడ్ కానిస్టేబుల్ కు ఘన సన్మానం

బోనకల్ ,డిసెంబర్ 21 ( జనం సాక్షి):
బోనకల్ పోలీస్ స్టేషన్లో గత కొన్ని సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ కర్నాటి శ్రీనివాస్ బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా ఎస్ఐ కె మధుబాబు , స్టేషన్ సిబ్బంది కలిసి బదిలీపై వెళ్తున్న తమ తోటి కానిస్టేబుల్ శ్రీనివాస్ ను ఘనంగా సన్మానించారు. తమతోపాటు విధులు నిర్వహించిన అతని సేవలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ ఆనంద్, రమేష్, నరసింహారావు, కృష్ణ ,సైదా శేఖర్, సాయి తదితర సిబ్బంది పాల్గొన్నారు.



# టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర మహాసభల గోడ పత్రిక ఆవిష్కరణ

బోనకల్ ,డిసెంబర్ 21 ( జనంసాక్షి)




టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర మహాసభల గోడపత్రికను మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య శనివారం నాడు ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా మండల విద్యాశాఖ అధికారి మాట్లా డుతూ నల్లగొండ పట్టణంలో జరిగే విద్యా మహాసభలు జయప్రదం కావాలని అదేవిధంగా ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణకు తీసుకోవలసిన చర్యలు గురించి కూడా మహాసభల్లో చర్చించాలని అన్నారు. ఈ సందర్భంగా టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి గుగులోతు.రామకృష్ణ, జిల్లా నాయకులు సద్దా బాబు మాట్లాడుతూ మూడు రోజులు పాటు నల్గొండ పట్టణంలో జరిగే టీఎస్ యుటిఎఫ్ స్వర్ణోత్సవ ఆరవ మహాసభ సందర్భంగా ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణ ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారం గురించి తీసుకోవలసిన వివిధ పోరాటాల గురించి చర్చించనున్నట్లు తెలిపారు. పోరాటాల పురిటిగడ్డ నల్లగొండలో జరిగే ఈ మహాసభల్లో అత్యధిక మంది ఉపాధ్యాయులు పాల్గొని మహాసభను విజయవంతం చేయవలసిందిగా ఉపాధ్యాయ లోకా నికి విజ్ఞప్తి చేశారు . ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ ఉపాధ్యక్షురాలు బి.సౌభాగ్య లక్ష్మి, మండల నాయకులు పి. నరసింహారావు, చిట్యాల. కోటేశ్వరరావు,ఏ. నాగేంద్ర టీఎస్ యుటిఎఫ్ సీనియర్ నాయకులు నాగ మహేష్,బి. శ్రీనివాసరావు, జి .శ్రీనివాసరావు జల్లా .సత్యనారాయణ, ప్రమీల, ఆర్ శ్రీనివాసరావు, సరస్వతి, జ్యోతి, గౌసుద్దీన్, కృష్ణకుమారి, హరికృష్ణ, ప్రసాద్, స్వరూ ప ఉపాధ్యాయులు పడిగేల. రవి, రిటైర్డ్ ఉపాధ్యాయులు పివి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి పోరాటాలే సమస్యల పరిష్కార మార్గాలు..

## రాయల రవికుమార్ పూర్వ పి డి ఎస్ యు నాయకులు

### విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాలి-నామాల ఆజాద్ పి డి ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,

### ఖమ్మం నగరంలో పి డి ఎస్ యు జనరల్ బాడీ సమావేశం

ఖమ్మం టౌన్,డిసెంబర్ 21(జనం సాక్షి) :




సమాజం మార్పు కోసం ప్రగతిశీల విద్యార్థులుగా విద్యార్థులను చైతన్యం చేస్తూ పోరాటాలు ఉధృతం చేయాలని పూర్వ పిడిఎస్యు నాయకులు రాయల రవికుమార్ పిలుపునిచ్చారు. స్థానిక రామ నరసయ్య విజ్ఞాన కేంద్రం నందు పి డి ఎస్ యు ఖమ్మం డివిజన్ జనరల్ బాడీ సమావేశంలో వారు ప్రారంభ ఉపన్యాసం చేస్తూ ప్రారంభిం చారు. పి డి ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే కెసిఆర్ ను తెలంగాణ సమాజమంతా ఎలా విస్మరించిందో అదే గతి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పడుతుందని హెచ్చరిం చారు. ఖమ్మం జిల్లా ప్రజల చిరకాల వాంఛ అయినటువంటి జిల్లా జనరల్ యూనివర్సిటీ హామీని జిల్లా నుండి ముగ్గురు మంత్రులు కృషి చేయాలన్నారు. గత ప్రభుత్వం విడుదల చేయనటువంటి ఫీజు రేయం బర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలను ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం దాటిన కనీసం విడుదల చేసిన దాఖలాలు లేవన్నారు. వసతి గృహ విద్యా ర్థులు మెస్ చార్జీలు పెంచారు కానీ పాత బకాయి లు విడుదల చేయడంలో జాప్యం ఎందుకు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగా బలోపేతంలో కీలకపాత్ర పోషిస్తున్నట్లు చెప్పే ప్రభుత్వం నేడు విద్యార్థులకు ప్రభుత్వ విద్యా సంస్థలలో కనీస వసతులు కల్పించకపోవడం శోచనీయమన్నారు. విద్యార్థుల సమయానికి అనుగుణంగా, విద్యార్థుల సంఖ్య అనుగుణంగా బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాల్సినటువంటి ప్రభుత్వం నేడు కనీసం ఆ వైపు చర్యలు తీసుకోకపోగా కనీసం విద్యార్థు లందరికి ఉచిత బస్ పాసు అమలు చేయక పోవడం వారి వైఖరికి నిదర్శనం అన్నారు. జూనియర్ డిగ్రీ కళాశాలలో డ్రాప్స్ తగ్గించి నాణ్యమైన బోధన అమలు చేయడంలో భాగంగా విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని, గత ప్రభుత్వం హామీ ఇచ్చి తప్పుకుంటే కనీసం మీరు ఆ హామీని అమలు చేయకపోవడం సమంజసమేనా తక్షణమే సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేయాలని లేని పక్షంలో విద్యార్థి ఉద్యమాల ద్వారానే, ప్రభుత్వ మెడలు వంచి సమస్యలు పరిష్కరించుకుంటామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు జిల్లా నాయకులు వినయ్, శ్రీకాంత్, పృధ్వి, నాయకులు సందీప్, చంద్రశేఖర్, శ్రీను, యశ్వంత్, ప్రసాద్, అశోక్, సాదిక్, వెంకటేష్, త్రివేణి, సమీరా, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో ఆహారోత్సవం..



బూర్గంపహాడ్ డిసెంబర్ 21 (జనంసాక్షి)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్మండల పరిధిలోని సందేళ్ళ రామాపురం ప్రాథమిక పాఠశాలలో శనివారం తెలంగాణ ఆహారోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా పిల్లల తల్లిదండ్రులు ఇంటి వద్ద వంటకాలు చేసుకుని పాఠశాలకు తీసుకువచ్చారు. హెచ్ఎం మాస్సింగ్ మాట్లాడుతూ ప్రతిరోజూ ఆహారంలో పౌష్టిక విలువలు సమపాళ్లలో ఉన్నట్లయితే రోగ నిరోధశక్తి మెరుగై పిల్లలు ఆరోగ్యకరమైన బాల్యాన్ని గడుపుతారన్నారు. ప్రతిరోజూ ఆహారంలో పిండి పదార్థాలు లభించే మొక్కజొన్న, రాగులు, పల్లీలు, కూరగాయలు, విటమిన్ ఏ అధికంగా ఉండే బొప్పాయి, ఆకుకూరలు, మొలకెత్తిన పెసలు, డ్రైఫూల్స్ జీడిపప్పు, పాలు, గుడ్లు, మాంసాహారం వంటివి అందిస్తే పిల్లలు పుష్టికరంగా, ఆరోగ్యవంతంగా ఉంటారన్నారు. అనంతరం ఆహార పదార్థాల ప్రదర్శన నిర్వహించి తల్లిదండ్రులు వీటిని ఎలా తయారుచేశారో అడిగి తెలుసుకున్నారు. అహారోత్సవంలో విద్యార్థిని టీ భాగ్యలక్ష్మి అన్ని పోషకాలు కలిగిన రాగి లడ్డూలు తయారుచేసి ప్రత్యేకత చాటుకుంది ఆ విద్యార్థినికి హెచ్ఎం బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ వి. నాగలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలించిన డిపిఓ

బోనకల్ మండలంలోని పలు గ్రామపంచాయతీలను శనివారం జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బోనకల్ మండలంలోని రావినూతల , పెద్దబీరవెల్లి గ్రామ పంచాయతీ లను సందర్శించి ఇందిరమ్మ ఇండ్ల యాప్ సర్వే ను స్వయముగా పరిశీలించి సంబంధిత పంచాయతీ కార్యదర్శులకు సర్వే త్వరగా పూర్తి చేయుటకు పలు సూచనలు చేసినారు. ఈ కార్యక్రమములో మండల పంచాయతీ అధికారి వ్యాకరణం వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి, రావినూతల పంచాయతీ కార్యదర్శి డి.వినోద్ కుమార్, పెద్ద బీరవల్లి పంచాయతీ కార్యదర్శి టి.రాము , గ్రామ పంచాయతీ సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి దినోత్సవము సందర్భంగా మహిళలకు క్రీడా పోటీలు



టేకులపల్లి,డిసెంబర్ 21 (జనం సాక్షి):

సింగరేణి దినోత్సవములో భాగంగా శనివారం సింగరేణి మహిళా ఉద్యోగులకు సింగరేణి కాలనీ టేకులపల్లి లో క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సేవా అధ్యక్షురాలు వీసం రమ, లేడీస్ క్లబ్ సెక్రటరీ శ్రీవాణి హాజరైనారు. ఈ క్రీడలలో మహిళలు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. క్రీడలలో పాల్గొన్న విజేతలకు డిసెంబర్ 23న జరిగే సింగరేణి దినోత్సవ వేడుకలలో జిఎం చేతుల మీదగా బహుమతులు అందజేస్తారు. ఈ కార్యక్రమంలో, కే ఓ సి సీనియర్ పర్సన్ ఆఫీసర్ అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కార్యాలయానికి తరలిన టీఎన్టీయూసీ మిత్రపక్షాలు..

బూర్గంపహాడ్ డిసెంబర్ 21 (జనంసాక్షి)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం సారపాక ఐటీసీ పీఎస్పీడీలో త్వరలో జరగనున్న గుర్తింపు సంఘం ఎన్నికలకు సంబంధించి ఖమ్మం. కలెక్టరేట్ వద్ద డిప్యూటీ కమీషనర్ ఆఫ్ లేబర్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశానికి శనివారం సారపాక నుంచి 80 కార్లలో ర్యాలీగా తరలివెళ్లారు. ఈ ర్యాలీని టీఎన్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోటు రంగారావు గుర్తింపు సంఘం అధ్యక్షులు కనకమేడల హరిప్రసాద్ కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రచార కార్యదర్శి గల్లా నాగభూషయ్య, రాష్ట్ర నాయకులు చాలా మహేశ్వరరావు.. టీఎన్టీయూసీ మిత్రపక్షాలు, సుమారు 300 మంది కార్యకర్తలు పాల్గొన్నారు.



# విజయవంతంగా ముగిసిన సిపిఐ(ఎం) జిల్లా మహాసభలు



**15 తీర్మానాలు ఆమోదం- 525 మంది ప్రతినిధులు హాజరు**

**23న రైతు రుణమాఫీ పై ఖమ్మం కలెక్టరేట్ ఎదుట సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా**

**నేడు మండల కేంద్రాల్లో, ఖమ్మంలో అంబేద్కర్ విగ్రహం వద్ద ఆందోళన**

**6 గ్యారంటీలు, జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై ఆందోళనలు**

విలేకరుల సమావేశంలో సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

ఖమ్మం టౌన్, (జనం సాక్షి) : ఖమ్మం జిల్లా సత్తుపల్లిలో రెండు రోజులు పాటు నిర్వహించిన సిపిఎం జిల్లా మహాసభలు విజయవంతంగా ముగిశాయని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తెలిపారు. శనివారం ఖమ్మం సుందరయ్య భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహాసభలకు మొత్తం 525 మంది ప్రతినిధులు లో 58 మంది మహిళా ప్రతినిధులు హాజరయ్యారని, రెండు రోజులు పాటు మూడు సంవత్సరాల నివేదికను ప్రవేశపెట్టామని అన్నారు. 21 రంగాల నుండి 28 మంది చర్చల్లో పాల్గొన్నారని, 21 మండలాలు, 7 పట్టణాలు, 5 డివిజన్ కమిటీ నుంచి 11 మంది చర్చల్లో పాల్గొన్నారని , 15 తీర్మానాలను మహసభ ఆమోదించడం జరిగిందని అన్నారు. రాబోయే కాలంలో ఈ సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేయాలని, మహాసభ తీర్మానించిందని, 42 మందితో నూతన కమిటీని మహాసభ ఎన్నుకోవడం జరిగిందని ,ఇందులో 11 మంది జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గా ఎన్నుకున్నారని తెలిపారు. ఈ మహాసభల్లో ఖమ్మం జిల్లా అభివృద్ధికి ఖమ్మం జిల్లా విడిపోయిన తర్వాత వ్యవసాయ రంగానికి ప్రధానంగా కావలసిన సాగునీటి రంగం సమస్యలపై ప్రధానంగా ఉందని, సమస్యల పరిష్కారం కోసం దాదాపు 20 సంవత్సరాల క్రితమే ఖమ్మం జిల్లాకి గోదావరి జలాలు వస్తే తప్ప జిల్లాకు పంటలు పండవని, జిల్లా అభివృద్ధి కాదని ఆనాడే సిపిఎం గుర్తించి తమ్మినేని వీరభద్రం నాయకత్వంలో మహా ప్రస్థాన పాదయాత్ర వంద రోజులు 2660 కిలోమీటర్లు ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పాదయాత్ర పూర్తి చేశారని అన్నారు. తర్వాత నిధులు విడుదల కోసం జిల్లా పార్టీ ఆధ్వర్యంలో 24 గంటలపాటు పదివేల మంది రైతాంగంతో సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం నిర్వహించామన్నారు. ప్రభుత్వం హామీ ఇచ్చేవరకు ఆందోళన నిర్వహించడంతో ప్రభుత్వం స్పందించి ఆమోదం తెలిపిందని అన్నారు. 2005 డిసెంబర్ 31న అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి వచ్చి దుమ్ముగూడెం ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారని తెలిపారు. వాటికి నిధులు కేటాయించలేదని, నిధుల కోసం మళ్లీ సిపిఎం, టిడిపి, న్యూ డెమోక్రసీ పార్టీల ఆధ్వర్యంలో ఖమ్మం నుండి హైదరాబాద్ వరకు పాదయాత్ర ప్రారంభించిందని నకిరేకల్ వెళ్లేసరికి బడ్జెట్లో నిధులు కేటాయించారని, దాంతో పాదయాత్ర నిర్మించామని తెలిపారు. ఆ తర్వాత కూడా నిధులు ఖర్చు పెట్టకపోవడం మరోసారి సిపిఎం దానిపై 1500 మంది రైతులతో సుమారు 350 కిలోమీటర్లు పాదయాత్ర నిర్వహించామని అన్నారు. దీంతో నిధులు కేటాయించాలని, ఈలోగా ప్రభుత్వం మారి టిఆర్ఎస్ అధికారులకు వచ్చిందని పేర్కొన్నారు. అప్పుడు తుమ్మల నాగేశ్వరావు టిఆర్ఎస్ లో చేరిన తుమ్మల నాగేశ్వరరావు మంత్రి అయ్యారని, 2016లో రెండు సంవత్సరాల్లో పూర్తి చేస్తామని చెప్పారని ,కానీ పూర్తి చేయలేదని, 2016లో దుమ్ముగూడెం ప్రాజెక్టును సీతారాం ప్రాజెక్టుగా పేరు మార్చి శంకుస్థాపన చేశారని అన్నారు. దానికి అప్పటి నుండి నిధులు కేటాయించడం లేదని బిఆర్ఎస్ పోయి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిందని, ఈ ఏడాది ఆగస్టు 15 వైరాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీతారామ ప్రాజెక్టుని ప్రారంభించారని, కానీ భూసేకరణ పూర్తి కాలేదని, కాలువలు తీయడం పూర్తి కాలేదు కానీ సీఎం శంకుస్థాపన చేశారని అన్నారు. జూలూరుపాడు నుంచి ఏన్కూరు మధ్యలో సాగర్ కెనాలకు లింక్ చేశారని కానీ కాల్వ పూర్తి కాలేదని, జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులు కోసం గత 20 సంవత్సరాలుగా సిపిఎం పార్టీ పోరాడిందని అన్నారు. ఆనాడు తెలుగుదేశం పార్టీ దుమ్ముగూడెం సాధ్యం కాదని చెప్పారని, కానీ సిపిఎం పోరాడి దుమ్ముగూడెం ప్రాజెక్టును సాధించిందని అన్నారు. కానీ 20 సంవత్సరాలు పూర్తయిన ఇంకా ప్రాజెక్టులు పూర్తి కాలేదని, కాంగ్రెస్ ప్రభుత్వంలో , టిఆర్ఎస్ ప్రభుత్వంలో పూర్తి చేయలేకపోయారని, ఇప్పుడు 20 సంవత్సరాలు దాటిపోయిందని ఇప్పటికి పూర్తికాలేదని ఆరోపించారు. ఇంకా దాదాపు దుమ్ముగూడెం సీతారామ ప్రాజెక్టుకి 1500 ఎకరాలు భూ సేకరణ చేయాలని, మెయిన్ కాలువతో పరిష్కారం కాదని, డిస్ట్రిబ్యూట్ కాలువలు కోసం ఇంకా 4500 ఎకరాలు కావాలని, కానీ ఇంకా భూసేకరణ చేయలేదని, ఇటీవల మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి 2026 ఆగస్టు 15 కల్లా పాలేరు కి అనుసంధానం చేసి ప్రాజెక్టు పూర్తి చేస్తామని చెప్పారని , కానీ నిధులు ఎంత కేటాయించారు అంటే రూ.790 కోట్లు అని ,దీని ప్రారంభానికి అసలు రెండు వేల కోట్లు ఖర్చు అయితే, ఇప్పుడు దాన్ని విలువ 20 వేల కోట్లకు పెరిగిందని, అది ఇప్పుడు పూర్తి చేస్తేనేనని ఆలస్యం అయితే ఇంకా పెరిగే అవకాశం ఉందని అన్నారు. ఖమ్మం జిల్లాలో 3 లక్షలకు పైగా గ్రాడ్యుయేట్లు ఉన్నారని, 80,800 మంది ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజీల రిజిస్టర్ చేయించుకుని ఉన్నారని, వారికి పరిశ్రమలు లేకపోవడం వల్ల ఉద్యోగాలు లేవని పరిశ్రమలు నెలకొల్పితే ఉద్యోగాలు వస్తాయని ప్రభుత్వాన్ని కోరారు . గత ప్రభుత్వం నిరుద్యోగులకు ఇది నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి పది సంవత్సరాలైనా నిరుద్యోగ భృతి అందజేయలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు అధికారంలోకొస్తే 4016లు నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చారని, అది ఎక్కడ అమలు చేయలేదని పరిశ్రమలు నెలకొల్పి నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 1,80 వేల ఉద్యోగాలు ఖాళీలు ఉన్నాయని ఇప్పటివరకు 40వేల ఉద్యోగాలు మాత్రమే పూర్తి చేశారని ,మిగతా కూడా పూర్తి చేయాలని కోరారు. రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీలో జిల్లాలో ఇంకా 1,25 వేల మందికి రుణమాఫీ చేయలేదని చెప్పారు. ఖమ్మం జిల్లా ఒక ఎడ్యుకేషన్ హబ్ గా మారుతుందని, చుట్టుపక్కల జిల్లాలకు ఖమ్మం జిల్లాకు అనేక ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలు ఉన్నాయని, కార్పొరేట్ పాఠశాలలు కార్పొరేట్ కళాశాలలో వస్తున్నాయని, అడ్డు అదుపు లేకుండా ఫీజులు పెంచేస్తున్నారని, సామాన్య ,మధ్యతరగతి ప్రజలు ఫీజులు కట్టలేని పరిస్థితి ఉన్నారని, ప్రైవేటు ఫీజుల నియంత్రణ చట్టాన్ని తేవాలని సభలో తీర్మానం చేశామని అన్నారు. రాబోయే రోజుల్లో వీటిపై పోరాటాలు చేస్తామని అన్నారు. ప్రభుత్వం వీటి నియంత్రించకపోతే ప్రభుత్వ విద్యా సంస్థలు నిర్వీర్యం అవుతాయని ,వీటిపై పై ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో సౌకర్యాలు మెరుగుపరచాలని, ప్రైవేటు విద్యాసంస్థలు ఫీజులు నియంత్రించాలని, సంక్షేమ హాస్టల్స్ మరుగుదొడ్లు, సరైన వసతులు లేవని, సొంత భవనాలు లేవని వాటికి ప్రభుత్వం నిధులు కేటాయించి వాటి అభివృద్ధికి పాటుపడాలని అన్నారు. ఖమ్మం జిల్లాకి జనరల్ యూనివర్సిటీ కావాలని, విద్యార్థుల సంఖ్య ఎక్కువగానే ఉందని, దీంతోపాటు ఖమ్మం చుట్టుపక్కల జిల్లాలకు కూడా చాలా ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. గత ప్రభుత్వం విద్యార్థులకు స్కాలర్షిప్లు ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకుండా నిర్లక్ష్యం వ్యవహరించిందని ,ఈ ప్రభుత్వం కూడా సంవత్సరం కాలమైన విడుదల చేయలేదని దీంతో చాలా కళాశాలలో మూసివేసే దిసికొచ్చాయని, దీనివల్ల కొన్ని చిన్న మధ్య తరగతి కళాశాలలు పూర్తిగా నిర్వీర్యం అయ్యే పరిస్థితి ఏర్పడి కార్పొరేట్ కళాశాలలో బాగుపడే పరిస్థితి వస్తున్నాయని, గత ప్రభుత్వం ఈ ప్రభుత్వం ఉద్దేశిపూర్వకంగానే కార్పొరేట్ కళాశాలను పెంచి పోషించేందుకు చేసేందుకే ఈ విధంగా చేస్తున్నాయని ,తక్షణం విద్యార్థులకు చెల్లించాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ కోసం రాష్ట్రంలో నారాయణ, రాఘవులు దీక్షలు చేశారని, అదేవిధంగా తమ్మినేని సైకిల్ యాత్ర నిర్వహించారని తెలిపారు . ఉద్యమాల తర్వాత అప్పటి కిరణ్ కుమార్ ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు కేటాయించిందని తెలిపారు. అప్పటినుంచి ఎస్సీ ఎస్టీ నిధులు కేటాయిస్తూ వాటిని పక్కదారి పట్టించారని ఆరోపించారు. టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ పూర్తిగా పక్కన పెట్టేసారని అన్నారు. దాని అమలు చేయాలని ఈ నిధులను ఎస్సీ ఎస్టీ కాలనీలకు అభివృద్ధికి కమిటీ హాల్ లకు ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. ఖమ్మం జిల్లా విడిపోయిన తరువాత జిల్లాలో ఐటిడిఏ లేకపోవడం వల్ల నాలుగు లక్షల మంది గిరిజన తెగలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని, జిల్లాలో ఐటిడిఏ ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లాలో వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించాయని, దాని వలన 11 లక్షల ఎకరాలకు పోడు పట్టాలిస్తామని చెప్పిన కేసీఆర్ నాలుగు లక్షల మందికి ఇచ్చారని మిగతా రైతులకు కూడా పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. లేనియెడల పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. జిల్లాలో ఉపాధి హామీ పథకం యూపీఏ వన్ ప్రభుత్వంలో పోరాడి సాధించుకున్న ఉపాధి హామీ చట్టం రోజురోజుకు బడ్జెట్లో నిధుల కేటాయింపులు లేవని, ప్రభుత్వం ఉపాధి హామీ కూలీలకు 600 రూపాయలు పెంచాలని డిమాండ్ చేశారు. అసంఘటిత రంగంలో కార్మికులకు ధరలకు అనుకూలంగా రెండు సంవత్సరాలకు ఓసారి కనీస వేతన సవరణ ప్రకారం 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.6 గ్యారంటీలు కాంగ్రెస్ ప్రభుత్వానికి అధికారాన్నిచ్చిందని, ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన సంబరాలు జరుపుకుందని, 6 గ్యారంటీలో రేషన్ కార్డు ఇంతవరకు అమలు చేయలేదని, 15 సంవత్సరాలుగా రేషన్ కార్డు లేకుండా లక్షల మందికి ప్రభుత్వ పథకాలు అమలు కాలేదని ఆరోపించారు. రేషన్ కార్డు లేకుంటే ఏ ప్రభుత్వ సబ్సిడీ గాని సంక్షేమ పథకాలు గాని అందుకోలేరని అన్నారు. రేషన్ కార్డు గురించి అందరు వాయిదా వేసుకుంటూ వస్తున్నారని, 6 గ్యారంటీలో రేషన్ కార్డు లేకపోవడం వల్ల చాలామంది పథకాలు అందుకోలేకపోతున్నారని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఒకటి అమలు చేశారని, అందులో కూడా బస్సులు తగ్గించారని, దీంతో ప్రజలతో ఇబ్బంది పడుతున్నారని బస్సులు పెంచాలని డిమాండ్ చేశారు. రైతు రుణమాఫీ రైతు భరోసా, కౌలు రైతులకు 15 వేలు రూపాయలు, మహిళలకు 2500 ఇస్తామని హామీ ఇచ్చారని అది కూడా ఇవ్వలేదని, ఇందిరమ్మ ఇల్లు పై సర్వే చేస్తామని చెప్తున్నారని ఆలస్యం చేస్తున్నారని తక్షణనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అన్ని గ్యారంటీని అమలు చేస్తామని చెప్పారని,మొదట 100 రోజుల్లో పూర్తి చేస్తామని చెప్పారని సంవత్సరం అవుతున్న పూర్తి చేయలేదని, ఇంకా గత ప్రభుత్వ వైఫల్యాలని మాట్లాడుతున్నారని , అధికారం వచ్చిన తర్వాత అమలు చేయకుండా గత ప్రభుత్వ వైఫల్యం పై మాట్లాడటం కాలం గడపడం వలన ఉపయోగం లేదని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వాటి అమలుకి పోనుకోవాలని, లేనియెడల జనవరి చివరి వరకు వేచి చూసి జనవరి తర్వాత ఆరు గ్యారెంటీ లపై అమలు కోసం పెద్ద ఎత్తున ప్రజల సమీకరించి ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. అదేవిధంగా రుణమాఫీ క సంబంధించి ఈనెల 23వ తేదీన ఖమ్మం కలెక్టరేట్ ఎదుట రుణమాఫీ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహిస్తున్నామని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర హెూం మంత్రి అమిత్ షా పార్లమెంట్ సభలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై అవమానకర వ్యాఖ్యలు చేయడం బాధాకరమైన అన్నారు. ఈ వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని, బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఆదివారం ఖమ్మం జిల్లాలోని అని మండల కేంద్రాల్లో, ఖమ్మం జడ్పీ సెంటర్ అంబేద్కర్ విగ్రహం వద్ద అమిత్ షాను బర్తరఫ్ చేయాలని, భారత రాజ్యాంగాన్ని కాపాడాలని, కోరుతూ అన్ని పార్టీల

## అసెంబ్లీ వేదికగా మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి పైచర్చ జరుగేనా..

పాలన అస్తవ్యస్తంగా మారింది, ఎన్నో గ్రామాలు ప్రభుత్వం నుంచి అభివృద్ధి నిధులు వస్తాయని గ్రామాలు అభివృద్ధి చెందుతాయని ఎదురుచూస్తున్నాయి, గ్రామాలలో సంవత్సరకాలం నుంచి కనీస మౌలిక సదుపాయాలు కూడా అందడం లేదు. మునుగోడు నియోజకవర్గంలో నిర్మితమవుతున్న శివన్నగూడ, లక్ష్మణపురం రిజర్వాయర్ల నిర్మాణంలో భూములు కోల్పోయిన భూ నిర్వాసితుల సమస్యలు నేటికీ పరిష్కారం కాలేదు, ఇంకా భూ నష్టపరిహారం అందరి వారు, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలు రానివారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలు ఇచ్చే ప్లాట్ ల కోసం సంవత్సర కాలం నుంచి ఎదురుచూస్తున్నారు, కానీ భూ నిర్వాసితుల సమస్యలపై ప్రభుత్వం ఏ మాత్రం దృష్టి సాధించడం లేదు. ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం నుండి ప్రజలు ఇందిరమ్మ ఇండ్ల కోసం ఎదురుచూస్తున్నారు, నియోజకవర్గ వ్యాప్తంగా లక్షల్లో దరఖాస్తులు చేసుకున్నారు, ప్రభుత్వం నుండి మాత్రం నియోజకవర్గానికి 300 ఇండ్లు మాత్రమే వస్తాయని అంచనా... లక్షల్లో దరఖాస్తులు ఉన్నప్పుడు సగం మందికైనా ఇల్లు మంజూరు చేయవలసిన అవసరం ఉంది, గత ప్రభుత్వం 10 సంవత్సరాల నుండి ఇండ్లు ఇవ్వకపోవడంతో ఈ సంఖ్య భారీగా పెరిగింది. ఇది ఏమైనా మునుగోడు నియోజకవర్గ అభివృద్ధిపై పాలకులు ప్రత్యేక దృష్టి సాధించాలని ప్రజలు కోరుకుంటున్నారు, హైదరాబాద్ కు కూత వేటు దూరంలో ఉన్న అభివృద్ధి లో చాలా వెనుకబడి ఉండడం తో పాలకులు ప్రభుత్వం నుండి నియోజకవర్గ అభివృద్ధి నిధులు తీసుకువచ్చి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో తీసుకెళ్లాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## యాంటీ నార్కోటిక్ డ్రగ్స్ డాగ్ టీం తో తనిఖీలు

టేకులపల్లి, డిసెంబర్ 21 (జనం సాక్షి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ఐపిఎస్ ఆదేశాల మేరకు, ఇల్లందు డి.ఎస్.పి, ఎన్.చంద్ర భాను సూచనల మేరకు టేకులపల్లి సిఐ తాటి పాముల సురేష్,టేకులపల్లి పిఎస్ సిబ్బంది, ఆంటీ నారోటిక్ సిబ్బందితో కలిసి టేకులపల్లి మండలం లోని వాగోడ్డు తండా, ముత్యాలంపాడు ఎక్స్ రోడ్, బీ కాలనీ లో ఆంటీ నార్కోటిక్ డ్రగ్స్ డాగ్ టీం తో మత్తు పదార్థాలకు సంబంధించిన తనిఖీలను శనివారం తనిఖీలను ముమ్మరంగా నిర్వహించారు. అదే విధంగా వాగొడ్డు తండా నందు గంజాయి మత్తు పదార్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.







## పిల్లలపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి డీఈవో వెంకటేశ్వర చారి

**బొమ్మనపల్లి పాఠశాలను సందర్శించిన రాష్ట్ర ఎఫ్ ఎల్ ఎన్ బృందం**

టేకులపల్లి,డిసెంబర్ 21( జనం సాక్షి):
పిల్లల చదువుల తీరు తెన్నులపై తల్లితండ్రులు నిత్యం ప్రత్యేక శ్రద్ధ చూపినప్పుడే వారికి బంగారు భవిష్యత్తు ఉంటుందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరచారి అన్నారు. శనివారం టేకులపల్లి మండలంలోని బొమ్మనపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పిటీఎం సమావేశం సందర్భంగా రాష్ట్ర ఎఫ్ ఎల్ ఎన్ బృందంతో కలిసి డీఈవో పిటీఎం సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులను ఉద్దేశించి డి ఈ ఓ మాట్లాడుతూ కేవలం పిల్లలను స్కూలుకు పంపించగానే సరిపోదని,స్కూల్లో చెప్పిన విషయాల తో పాటు పిల్లల దైనందిన కార్యక్రమాలను తల్లి దండ్రులు క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. స్కూల్ హెచ్ఎం, ఎం.జ్యోతిరాణి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ పొగాకు లక్ష్మి, ఎఫ్ ఎల్ ఎన్ ( ఫౌండేషన్ లిట్రసి అండ్ న్యూమరసి ) రాష్ట్ర ప్రాజెక్టు లీడ్ బి. విశాల్, రాష్ట్ర ప్రాజెక్టు మేనేజర్లు గాయత్రి, నిహిత్, విద్యాశాఖ జిల్లా అకాడమీక్ మానిటరింగ్ అధికారి నాగ రాజశేఖర్, జిల్లా సమ్మిళిత విద్యాధికారి సైదులు, జిల్లా విద్యా ప్లానింగ్ అధికారి సతీష్, ఎఫ్ ఎల్ ఎన్ జిల్లా పరిశీలకుడు కార్తీక్, బొమ్మనపల్లి స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం మంగీలాల్, టీచర్ జర్పల పద్మ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డిఇఓ , విద్యాశాఖ జిల్లా బృందం విద్యార్థులు ప్రదర్శించిన నాటికను,గణిత శాస్త్ర సామర్థ్యాల విద్యార్థుల లైవ్ ప్రదర్శనను అధికారులు పరిశీలించారు.ఫుడ్ ఫెస్టివల్ ను బోధనోపకరణాల ( టి ఎల్ ఎం )మేళా ను సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ ప్రవేశపెట్టిన ఎఫ్ ఎల్ ఎన్ 100 రోజుల కార్యక్రమం ప్రగతిని కూడా ప్రత్యక్షంగా తనిఖీ చేశారు.



## రామానుజన్ జయంతి సందర్భంగా ముగ్గుల పోటీలు

టేకులపల్లి, డిసెంబర్ 21 (జనం సాక్షి): డిసెంబర్ 22 రామానుజన్ జయంతి సందర్బంగా జిహెచ్ఎస్ టేకులపల్లి పాఠశాలలో రామానుజన్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ విద్యార్థులు తయారు చేసి పాఠశాలలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో గణిత టీచర్స్ స్వరూప,సురేష్,రాణి,లెనిన్, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.







## పృధ్విరాజ్ చౌహాన్ విగ్రహ ప్రతిష్ఠకు స్థలం కేటాయించాలి

పాల్వంచ, డిసెంబర్ 21 (జనంసాక్షి) :

మండల కేంద్రం పాల్వంచలో పృధ్విరాజ్ చౌహాన్ విగ్రహ ప్రతిష్టకు స్థలం కేటాయించాలని సేవాలాల్ యువసేన జిల్లా అధ్యక్షుడు భానోత్ భరత్ డిమాండ్ చేశారు. శనివారం ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ భారత హైందవ ధర్మ వీరుడు పృధ్విరాజ్ చౌహాన్.భారత దేశంలో అజ్మీర్. ఢిల్లీ రాజ్యాలను పరిపాలించారని, 1169లో పట్టాభిషేకం పొంది ఎన్నో రాజ్యములను ఓడించి వారి రాజ్యాలను కైవసం చేసుకున్నారన్నారు. 1191లో షాపుద్దీన్ ఘోరీ మహమ్మద్ ఇరాన్ కైబర్ పంజాప్ పై1.20 లక్షల సైనికులతో ఢిల్లీపై దండయాత్ర కు వచ్చారని. పృధ్వీరాజ్ చౌహాన్ 150 మంది రాజులను ఏకం చేసి 3లక్షల సైనికులు గోరి మహమ్మద్ పై దండయాత్రకు దిగారని తెలిపారు. మహమ్మద్ గౌరిపై పృధ్విరాజ్ చౌహాన్ ఓడిపోగా తదానంతరం పృధ్వీరాజ్ చౌహాన్ మరియు అతని స్నేహితుడిని బంగ్లాదేశ్ లో యుద్ధ సైనికులు గా బంధించారని పృథ్వీరాజ్ చౌహాన్ కళ్ళల్లో అగ్ని సూలాలతో పొడిచారు. గుడ్డివాడైన. అందుడైన పృధ్విరాజ్ చౌహాన్ బాణం విసిరి గోరి మహమ్మద్ ను చంపిడం జరిగిందనన్నారు. అతనిని చంపి పృథ్వీరాజ్ చౌహాన్ వీరమరణం పొందారని అలాంటి మహొన్నత వ్యక్తి మరియు ఢిల్లీని పరిపాలించిన చివరి హిందూ రాజు పృధ్విరాజ్ చౌహాన్ విగ్రహాన్ని పాల్వంచ మండల కేంద్రంలో ప్రతిష్టించాలని సేవాలాల్ సేన డిమాండ్ చేస్తుందని అన్నారు.

## పాల్వంచలో అంతర్జాతీయ ధ్యాన దినోత్సవం



పాల్వంచ, డిసెంబర్ 21 (జనంసాక్షి)

పాల్వంచ కెటిఇపిఎస్ 7వ దశ యాజమాన్యం, కెటిపిఎస్ కాలనీ పిరమిడ్ స్పిర్చువల్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ ధ్యాన్య దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎవి స్కూల్ విద్యార్థిని, విద్యార్థులతో కెటిపిఎస్ అభ్యుదయ స్కూల్ విద్యార్థిని విద్యార్థులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా 7వ దశ చీఫ్ ఇంజనీర్ పాలకుర్తి వెంకటేశ్వరరావు చేతుల మీదుగా ధ్యాన జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సి ఎం శ్రీనివాసరావు, ఎస్‌పిఇ యుగపతి, నాగరాజు, డిఎవి ప్రిన్సిపాల్ షాజీ, అభ్యుదయ స్కూల్ ప్రిన్సిపాల్ రమ, ధ్యాన గురువులు నాగేశ్వరావు, సారయ్య, సిహెచ్ శ్రీనివాసరావు, సుధ, అరుణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానం అందిపుచ్చుకోవాలి-సిఐ వినయ్‌కుమార్

పాల్వంచ, డిసెంబర్ 21 (జనంసాక్షి)
విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానంను అందిపుచ్చుకోవాలని పాల్వంచ పట్టణ సిఐ వినయ కుమర్ పేర్కొన్నారు. పాల్వంచ పట్టణంలోని ఎయిమ్స్ స్కూల్ పాఠశాలలో ఏర్పాటు చేసిన 'స్టూడెంట్ రెడ్ కాన్ఫరెన్స్ ను సి.ఐ ప్రారంభించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన ప్రయోగాలను ఎంతో ఆసక్తిగా సిఐ తిలకించారు. ఈ క్రమంలో విద్యార్థులను అడిగి ప్రయోగ వివరాలు తెలుసుకొని అభినందించారు
విద్యార్థుల్లో ఎంతో ప్రతిభ ఉన్నదని వాటి ప్రదర్శనలు ఎంతో ఉపయోగకరమైనవని భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ నాగభూషణం మాట్లాడుతూ ఈ పాఠశాల లీడ్ ఆధ్వర్యంలో ఉన్నత విలువలు కాన్సెప్ట్ చేసిన లెర్నింగ్ ఉంటుందని మా విద్యార్థులు ఇంగ్లీష్ ,మ్యాథ్స్, సైన్స్ లలో వివిధ సబ్జెక్టులలో ప్రదర్శనలు ఇచ్చారని వివరించారు. విద్యార్థులకు సహకరించిన తల్లిదండ్రులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## గ్రంధాలయానికి కెటిపిఎస్ 6వ దశ సేవా సమితి వితరణ

పాల్వంచ, డిసెంబర్ 21 (జనంసాక్షి) :
పాల్వంచ శాఖా గ్రంధాలయానికి కెటిపిఎస్ 7వ దశ సేవా సమితి ఆధ్వర్యంలో వితరణ చేశారు. గ్రంధాలయానికి కుర్చీలు, పుస్తకాలు, లాంగ్ టేబుల్, ఫ్యాన్స్, పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థుల కొరకు కాంపిటేటివ్ బుక్స్ ఏర్పాటు చేయడంతో పాటు గ్రంధాలయానికి పెయింటింగ్ వేయించారు. ఈమేరకు 6వ దశ సేవా సమితి అధ్యక్షులు ఎం శ్రీనివవాసరావు మాట్లాడుతూ డిఎస్సీ, పోలీస్, గురుకుల, గ్రూప్స్ వంటి నోటిఫికేషన్స్‌లలో ఉద్యోగాలు సాధించుకునేందుకు ఈ పుస్తకాలు ఉపయోగ పడతాయని మున్ముందు కూడా మరిన్ని అందిస్తామన్నారు. అదే విధంగా ఈ గ్రంధాలయంలో అనేక పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని పోటీ పరీక్షలకు సంబంధించి యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంధ పాలకుడు కె మధుబాబు, డిఇలు ఎన్ శ్రీనివాసరావు, జక్క ప్రసాద్, కిరణ్‌కుమార్, చీఫ్ కెమిస్ట్ గిరిధర్, ఎఇలు వేణు తదితరులు పాల్గొన్నారు.

## త్రివేణి పాఠశాలలో ఘనంగా గణిత దినోత్సవం




పాల్వంచ, డిసెంబర్ 21 (జనంసాక్షి) :
పాల్వంచగల త్రివేణి పాఠశాలలో గణిత శాస్త్ర దినోత్సవాన్ని శనివారం అత్యంత ఉత్సహంగా జరిపారు. పాఠశాల ప్రిన్సిపాల్ జి నేతాజీ ఆధ్వర్యంలో పాఠశాల ప్రాంగణాన్ని పాఠశాలలో గణితమును బోధించే ఉపాధ్యాయులు అయినటువంటి గంగాధర్, ప్రభాకర్, రామకృష్ణ, సృజన, వాణిలు అత్యంత సుందరంగా గణిత శాస్త్ర నమూనాలతో అలంకరించారు. శ్రీనివాస రామానుజన్ చిత్రపటమును ఏర్పాటు చేసిన తర్వాత ముఖ్య అతిధిగా విచ్చేసిన పాఠశాల సిఆర్‌ఓ కె మురళి కృష్ణ రామానుజన్ చిత్రపటానికి పూలమాలంకరణ చేసి ఘనంగా అంజలి ఘటించారు. అనంతరం పాఠశాలలోని గణిత ఉపాధ్యాయులు అందరూ పూలతో గణ నివాళి అర్పించారు. విద్యార్థులందరికీ విజ్ఞాన ప్రశ్నావళి, చిత్రలేఖనం మరియు గణిత నమూనా సంబంధ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రధానం అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో గణిత శాస్త్రమును బోధించే ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి, కిడ్స్ ఇంచార్జ్ జి కవిత, క్యాంపస్ ఇంచార్జ్ సురేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



